నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 01, ఫిబ్రవరి 2023 16 పేజీలు




## భక్తుల సౌకర్యార్థం యాదగిరిగుట్టపై

# ఐదు లిఫ్టులు ఏర్పాటు



2లో...

**రూ.25కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి భక్తులకు మరిన్ని సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. గుట్ట కింద నుంచి నేరుగా కొండపైకి భక్తులు వెళ్లేలా ఐదు లిఫ్టులను నిర్మించున్నారు. ఒక్కో లిఫ్టులో



## ఆన్‌లైన్ మూల్యాంకనానికి విద్యార్థుల

# సుముఖత

**దశల వారీ మూల్యాంకనానికి ఇంటర్ బోర్డు నిర్ణయం**

**అక్రమాలకు అడ్డుకట్ట**

**ఖర్చు తగ్గి త్వరగా ఫలితాలు విడుదల**

**పకడ్బందీ అమలుకు అధికారుల చర్యలు**

**నడిగూడెం, జనవరి 31 ప్రభాతవార్త** ఇంటర్మీడియెట్ విద్యా విధానంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. విద్యార్థుల ఆసక్తి మేరకు కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నారు. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు వృత్తి విద్యా కోర్సులు సైతం అమలు చేస్తున్నారు. ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు ఎంసెట్‌లో కూడా కళాశాలల్లోనే విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలోపేతం చేసేందుకు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు వినూత్న పద్దతులు అవలంభిస్తున్నారు. టెస్ట్ బుక్స్ ఉచితంగా అందజేయడంతో పాటు ఎంసెట్‌లో శిక్షణ పొందేందుకు మెటీరియల్ కూడా ఉచితంగా అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో బోర్డు అధికారులు మరో అడుగు ముందుకేసి ఈ విద్యా సంవత్సరం ఇంటర్ జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో మూ ల్యాంకనం చేసేందుకు నిర్ణయించారు.



2 లో..

## పంచాక్షరీ నామస్మరణతో మార్మోగుతున్న

# చెర్వుగట్టు



**భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్న చెర్వుగట్టు**

**శాస్త్రోక్తంగా స్వామి వారి అగ్నిగుండాలు**



బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం తెల్లవారుఝామున స్వామి వారి అగ్నిగుండాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్దలతో చలిని

2లో..

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త** జిల్లాకే తలమానికంగా నిలుస్తున్న తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గట్టు ప్రాంతమంతా ఆధ్యాత్మికతతో, పంచాక్షరీ నామస్మరణతో మార్మోగుతోంది.

## కొలిచిన వారికి

# కొంగు బంగారం

**అర్వపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రెండో యాదగిరీశునిగా పేరుందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయం కొలిచిన వారికి కొంగు బంగారమై విరాజిల్లుతుంది. ప్రతి ఏడు వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలు 15రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ జాతరకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులుతరలి వస్తుంటారు. దేవాలయానికి పూర్వ వైభవం వచ్చేలా ఈ జాతరను జరిపిస్తున్నారు. ఫిబ్రవరి 1 నుండి 18 వరకు బ్రహ్మోత్సవాలు శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 1 నుండి 18 వరకు 15 రోజులపాటు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలు భాగంగా ముఖ్య ఘట్టాలు



2 లో..

**అర్వపల్లి శ్రీయోగానంద లక్ష్మీనరసింహాస్వామి దేవాలయం ఫిబ్రవరి 1 నుండి 18 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు**

**హాజరుకానున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్**



2లో...

# జంతు హింస చట్టాన్ని తప్పకుండా పాటించాలి

**జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి**

## బీబీనగర్‌లో మరో కల్తీ పాల వ్యాపారంపై..

# దాడులు



2లో...

**బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త** కల్తీ పాల ఉత్పత్తుల తయారీ కేంద్రాలపై ఇటీవల దాడులు చేసి నివ్వరపోయే నిజాలను బయటపెట్టిన ఘనట మరువకముందే మరో మారు కల్తీపాల వ్యాపారం గుట్టురట్టు చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. బీబీనగర్ మండలంలో మరోమారు కల్తీ పాల తయారీ కేంద్రాలపై ఎస్‌ఓటి పోలీసులు, స్థానిక పోలీసు బృందాలు దాడులు చేసి

# ఆన్‌లైన్ మూల్యాంకనానికి విద్యార్థుల సుముఖత

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో 407 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ప్రతి స ంవత్స రం ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు సుమారు 5 లక్షలకంటే ఎక్కువ మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుంటారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించి లక్షల సంఖ్యలో జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. సదరు మూల్యాంకనాన్ని సమర్ధవంతంగా, పకడ్బందీగా అమలు చేసేందుకు ఇప్పటి నుండే చర్యలు చేపట్టారు. టెండర్లను కూడా ఆహ్వానించిన సంగతి తెలిసిందే. వార్షిక పరీక్షల సమయం దగ ్గర పడుతుండడంతో ఆన్‌లైన్ మూల్యాంకనం అమలుకు చర్యలు, ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మూల్యాంకనానికి ఎక్కువ శాతం మంది లెక్చరర్లు, విద్యార్థులు సుముఖతను వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరిలో ఇంటర్మీడియెట్ సైన్స్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 15 నుండి అన్ని కోర్సుల విద్యార్థులకు థియరీ పరీక్షలు ప్రారంభమవుతాయి. దీంతో ఆన్‌లైన్ మూల్యాంకనంపై ప్రత్యేక దృష్టిసారించారు. మూల్యాంకనంలో లోపాలు తలెత్తకుండా సమర్ధవంతంగా అమలు చేయాలని పలువురు కోరుతున్నారు. లేని పక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, రాజకీయ పక్షాల నుండి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్ మూల్యాంకనం విజయవంతంగా అమలు చేయాలనేదే ఇంటర్ బోర్డు ఉన్నతాధికారుల ప్రధాన లక్ష్యం. ఆఫ్‌లైన్ మూల్యాంకనంలో పలు అక్రమాలు, అవకతవకలు గతంలో చోటుచేసుకోవడంతో విద్యార్థులు నష్టపోయారు. అధికారులు కూడా విమర్శలపాలయ్యారు. దీంతో అత్యంత పకడ్బందీగా మూల్యాంకనం జరిగేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఆఫ్‌లైన్ మూల్యాంకనంతో ఖర్చు పెరగడంతో పాటు జవాబు పత్రాల మూల్యాంకనంలో జాప్యం జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో లోపాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఆన్‌లైన్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. సైన్స్ కోర్సుల జవాబు పత్రాలను మినహాయించి ఈ విద్యా సంవత్స రం మిగిలిన కోర్సుల జవాబు పత్రాల మూల్యాంకనం ఆన్‌లైన్‌లో చేసేందుకు అధికారులు టెండర్లను కూడా ఆహ్వానించారు. ఈ విద్యా సంవత్స రం మొదటగా 35 లక్షల జవాబు పత్రాలను మూల్యాంకనం చేసేందుకు నిర్ణయించి అందుకు అనుగుణంగా టెండర్లు పిలిచారు. బార్‌కోడ్ ఆధారంగా జవాబు పత్రాలను స్కాన్ చేసి వాల్యుయేటర్లకు పంపించి మూల్యాంకనం చేయడం ఈ విధానం ప్రత్యేకత. రెగ్యులర్, వృత్తి విద్యాకోర్సులు, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ విద్యార్థుల జవాబు పత్రాలు కూడా ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేయనున్నారు. ఈ విద్యా సంవత్స రంలో మూల్యాంకనం ప్రారంభించి 2024-25 విద్యా సంవత్స రంలో అన్ని కోర్సుల జవాబు పత్రాలను మూల్యాంకనం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సాంకేతిక విద్యామండలి, పాలిటెక్నిక్ సెమిస్టర్ జవాబు పత్రాల మూల్యాంకనం ఆన్‌లైన్‌లో కొనసాగుతుంది. బిఆర్ అంబేద్కర్, ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలల్లో కొంత కాలంగా ఆన్‌లైన్ మూల్యాంకనం చేస్తున్నారు. వాల్యుయేటర్లు ఎక్కడి నుండైనా వాల్యుయేషన్ చేయవచ్చు. అవకతవకలకు ఆస్కారం లేకుండా జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా చేసే అవకాశ ం ఉంటుంది. ఓటిపి ఆధారంగా స్కాన్ చేసిన జవాబు పత్రాలను వ్యాల్యుయేషన్‌కు పంపిస్తారు. ఈ క్రమంలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకునే అవకాశం ఉండదని అధికారులు పేర్కొనడంతో ఎక్కువ శాతం మంది విద్యార్థులు, అధ్యాపకులు సుముఖత చూపుతున్నారు. ఎంత మేరకు అమలవుతుందో వేచి చూడాలి.

**ఆన్‌లైన్ మూల్యాంకనంపై శిక్షణ ఇవ్వాలి: కొల్లు శ్రీనివాస్, కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్, రాష్ట్ర నాయకులు**



ఇంటర్మీడియెట్ జవాబు పత్రాల మూల్యాంకనం ఆన్‌లైన్‌లో చేయడం స్వాగతిస్తున్నాం. సాంకేతిక రంగం శరవేగంగా విస్తరిస్తుంది. ఉన్నత విద్య పరిధిలో పలు విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల్లో ఇప్పటికే జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేస్తున్నారు. లెక్చరర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి ప్రయోగాత్మకంగా కొన్ని సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలి. మూల్యాంకనంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి దశల వారీగా అన్ని సబ్జెక్టులకు విస్తరింపజేసే మంచి ఫలితాలు వస్తాయి. ఇందుకు సంబంధించి ఇప్పటి నుండే లెక్చరర్లకు శిక్షణ ఇవ్వాలి.

# పంచాక్షరీ నామంతో మార్మోగుతున్న చెర్వుగట్టు

(మొదటి పేజీ తరువాయి..)

లెక్క చేయక అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నిప్పులపై నడిచి తమ మొక్కులు తీర్చుకున్నారు.చెర్వుగట్టు గట్టుపై స్వామి వారి అగ్నిగుండాలలో నడవటం సమస్త పాప క్షయకరమని ఇక్కడి భక్తుల నమ్మిక.శైవాగమన శాస్త్ర ప్రకారం ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ శాంతి హోమములు నిర్వహించిన అనంతరం అగ్నిగుండాల ఏర్పాటు చేశారు. అధికారులు, పోలీసు సిబ్బంది ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. అనాదిగా స్వామి వారి అగ్నిగుండాలలో నడవటం వలన ప్రజలు తాము చేసుకున్న పాపాల ప్రక్షాళణ అయి సమస్త రోగ బాధలు, గాలి వంటివి శరీరాన్ని విడిచి పోతాయని భక్తుల ప్రగాఢ నమ్మిక.నిప్పులు ఏర్పాటు చేశాక మొదటగా అర్చకులు ఆలయ ప్రాంగణంలో మేళ తాళాలతో స్వామి వారి ఊరేగింపు నిర్వహించిన అనంతరం నిప్పులపై నడవగా వారి వెంట శివనామ స్మరణ చేస్తూ, వివిధ విన్యాసాలు చేస్తూ శివసత్తులు, శివభక్తులు, ఆలయ అధికారులు, ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు, పోలీసు సిబ్బంది నిప్పులపై నడిచారు.అనంతరం భక్తులను నిప్పులపై నడిచేందుకు అనుమతించారు.కార్యక్రమం ఆసాంతం ఎటువంటి అపశ్రుతి జరగకుండా పోలీసు సిబ్బంది , ఫైర్ డిపార్ట్‌మెంటు బందోబస్తు ఏర్పాటు చేశారు.పూజా కార్యక్రమాలలో ఆర్‌డిఓ జయచంద్ర రెడ్డి, డిఎస్పీ నర్సింహ్మారెడ్డి, సిఐ శివరాంరెడ్డి, తహశిల్దార్ మురళి మోహన్,ఎస్సై రామకృష్ణ, ఎంపిడిఓ యాదగిరి, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్,చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ కె.మహేంద్రకుమార్( అసిస్టెంట్ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ),ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రెడ్డి,స్థానిక సర్పంచ్ మల్గ బాలకృష్ణ,స్థానిక నాయకులు,అధికారులు,అర్చక బృందం పాల్గొన్నారు.

**ఉత్సవాలలో ప్రత్యేక పూజలు**

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారు ఝామున









స్వామి వారి అగ్నిగుండాలు, గణపతి పూజ, కుంకుమార్చన, శ్రీ ఎల్లమ్మ బోనాలు, త్రిచవిధానేన సౌరపారాయణం, దీక్షాహోమము, బలిహరణ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు,బిల్వార్చన, నీరాజన మంత్రపుష్పాము, తర్ధప్రసాద వినియోగము, సాయంత్రం ఉపనిష త్పారాయణ, దక్షామోమములు, మన్యుసూక్త హోమములు, బలిహరణ, నరాజన మంత్రపుష్పము, తీర్ధ ప్రసాద వినియోగములు నిర్వహించారు.

**ఉత్సవాలలో నేడు.....**

సోమవారం రాత్రి తెల్లవారితే మంగళవారం తెల్లవారుజామున దోపోత్సవము - అశ్వవాహన సేవ (అర్చకులు డా॥.పి.రామలింగేశ్వర శర్మ చే మృగయావినోదము ప్రవచనము) నిర్వహించబడును.

# భక్తుల సౌకర్యార్ధం యాదగిరిగుట్టపైకి ఐదు లిఫ్టులు ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి..)

ఒకేసారి 25 నుంచి 35 మంది వెళ్లేఆ ప్రణాళిక రూపొందిస్తున్నారు. లిఫ్టుల నుంచి పైకి వెళ్లిన తర్వాత నేరుగా క్యూ కాంప్లెక్స్‌కు ప్రత్యేకంగా కారిడార్ ఏర్పాటు చేయనున్నారు. కారిడార్ మీదుగా క్యూ కాంప్లెక్స్, ఆలయం వరకు చేరుకోవచ్చు, అటు నుంచి డైరెక్ట్‌గా దర్శనానికి వెళ్లవచ్చు, లిఫ్టుల ఏర్పాటు కోసం పనులు మొదలు కానున్నాయి. ప్రస్తుతం విజయవాడ దుర్గమ్మ ఆలయం, అన్నవరం గుడిలో ఈ తరహా లిఫ్టులు ఉన్నాయి. లిఫ్టులు అందుబాటులోకి వస్తే సాధారణ భక్తులతోపాటు దివ్యాంగులు, వృద్ధులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

**-రూ.25కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు**

గుట్ట కింద ఉత్తర భాగంలో ఐదు లిఫ్టుల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం, ఇందుకు రూ.25కోట్ల దాకా అవసరం. లిఫ్టుల నుంచి క్యూ కాంప్లెక్స్ వరకు కారిడార్ ఉంటుంది. అక్కడి నుంచి క్యూ కాంప్లెక్స్ ద్వారా స్వామి వారి దర్శనానికి చేరుకోవచ్చు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే తదుపరి పనులు ప్రారంభిస్తామని అధికారులు వివరించారు.

# కొలిచిన వారికి కొంగు బంగారం

(మొదటి పేజీ తరువాయి..)

5న ఆదివారం కళ్యాణోత్స వం, 7న మంగళవారం రథోత్స వం, 9న గురువారం పోన్నోత్స వం, 15న బుధవారం పారువేట కార్యక్రమాలు జరుపబడుతాయి. 18న బ్రహ్మోత్స వాలు ముగుస్తాయి. జాజారెడ్డిగూడెం దేవాలయానికి ఉత్స వమూర్తులను ఊరేగింపుగా తరలిస్తారు. కళ్యాణ మహోత్స వానికి హాజరుకానున్న మంత్రి జగదీస్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ ఫిబ్రవరి 5న జరిగే కళ్యాణం మహోత్స వానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌లు హాజరై ప్రబుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు. బ్రహ్మోత్స వాలకు ఏర్పాట్లు పూర్తి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్స వాలు పూర్వ వైభవం తెచ్చేలా ఈసారి కూడా జరిపేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవాలయ పాలకవర్గం రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా ప్రధాన ఉత్స వాలలో రథోత్స వం రోజున బుల్లెట్ బాస్కర్ బృందం, హైదరాబాద్ సిద్దార్థ మాదవ్ బృందాల చే కామెడీ షో, డాన్స్ కార్యక్రమాలు సినీ కళాకారులచే నిర్వహించనున్నారు.

# బీబీనగర్‌లో మరో కల్తీ పాల వ్యాపారంపై దాడులు

(మొదటి పేజీ తరువాయి..)

కల్తీ పాల తయారు గుట్ట రట్టు చేసినట్లు ఎస్‌ఐ సైదులు తెలిపారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పెళ్లి బాల్‌రెడ్డి పాల కేంద్రంపై దాడులు నిర్వహించగా అతను కల్తీ పాల ఉత్పత్తులకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ చేశారు. కల్తీ పాలను తయారు చేసేందుకు దూల్వార్ తాజా స్కిమ్డ్ మిల్క్ ఫౌడర్ వాడుతూ పాలను కల్తి చేస్తున్నట్లు తెలిపారు. అతడి నుంచి 200 లీటర్ల కల్తీ పాలు, దోల్వార్ తాజా స్కిమ్డ్ మిల్కు ఫౌడర్, రెండు ప్యాకెట్లు, కాళీ పాల పొడి ప్యాకెట్లు, ఒకటి ఫోర్ వీలర్ వాహనంను జప్తు చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# మిషన్ భగీరథ పైలాన్ పార్కును సందర్శించిన అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

చౌటుప్పల్, జనవరి 31 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైలాన్ పార్కును మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రగతి నుంచి రూ.60 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. చిన్న పిల్లల కోసం, ఓపెన్ జిమ్, లైటింగ్, గార్డెనింగ్, పెయింటింగ్ తదితర పనులను పరిశీలించారు. అతి త్వరలో పార్కును ప్రజల సందర్శనార్ధం వినియోగంలోకి తీసుకువస్తామని మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి అదనపు కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఇ విశ్వేశ్వర్, కాంట్రాక్టర్ మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# అవినీతిమయమైన తెల్లబెల్లి సొసైటీ

-బినామీ పేర్లతో లోన్లు డ్రా చేసిన వైనం
-నమ్మించి రైతులను నట్టేట ముంచిన అధికారి
-అప్పుల ఊబిలో సహకార సంఘం
-ఆన్‌లైన్ కావడంతో వెలుగులోకి వచ్చిన అక్రమాలు

అనంతగిరి, జనవరి 31 ప్రభాతవార్త




1904 సహకార రంగ చట్టం ద్వారా గ్రామాల్లోని రైతులు సంఘటితమై వ్యవస్థాపూర్వక పరపతిని పొందడం కోసం సహకార సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. దీనిలో భాగంగా ఏర్పడిన సహకార సంఘమే తెల్లబెల్లి ప్రాథమిక సహకార సంఘం. దీనిని 1939 స ంవత్స రంలో కొద్ది మంది రైతులు వాయిలసింగారం, తెల్లబెల్లి రైతులు కలిసి వాయిలసింగారం వేదికగా ఏర్పాటు చేసుకున్నారు. రాజకీయ సమీకరణాల నేపథ్యంలో దీనిని తెల్లబెల్లికి మార్చడం జరిగింది. సహకార సంఘం ద్వారా వ్యవసాయ రంగానికి కావాల్సి న స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను సులభ పద్ధతిలో తక్కువ వడ్డీ రేటుకు పొందడానికి అవకాశం ఉండేది. ఈ సంఘం దినదినాభివృద్ధి చెందుతూ 1200లకు పైగా ఖాతాదారులతో బలమైన సంఘంగా ఏర్పడింది. రెండు గ్రామాల్లోని చిన్న, సన్నకారు రైతులకు పరపతి సౌకర్యాన్ని అందించి అందరి మన్ననలను పొందిన సహకార సంఘానికి నేడు కన్నీళ్లు కార్చే పరిస్థితి ఏర్పడింది. తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సుదీర్ఘకాలంగా పనిచేసిన అధికారి ఆర్థిక లావాదేవీలలో అన్ని రకాలైన లొసుగులు తెలిసిన అధికారి సొమ్ము పక్కదారి పట్టించడం రైతుల డిపాజిట్లపై వడ్డీ లాంటివి పక్కదారి పట్టించారని డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. స్వగ్రామానికి చెందిన కొంత మంది డైరెక్టర్లతో ఫిర్యాధులు చేయి స్తున్నా దని మిగిలిన డైరెక్టర్లు ఆరోపిసు ్తన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు లక్ష రూపా యలు రుణమాఫీ జరిగి తే వెను వెంటనే రుణ మాఫీ అయిన ఖాతా దారుల పేరిట వారికి తెలియకుండా లోన్ రెన్యువల్ చేయించి డ బ్బులు డ్రా చేసి సొంత వినియోగానికి వాడుకున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిరక్షరాస్యులైన ఖాతాదారుల వద్దకు సంఘ సిబ్బంది వచ్చి వివిధ రకాలైన జమ చిట్టీల మీద సంతకాలు చేయించుకుని తీసుకు వెళ్లేవారని, తమకు తెలియకుండానే తమ పేర్లతో తమ పేరుతో లక్షల రుణం ఉన్నట్లు నోటీసులు జారీ చేసే వరకు నివ్వెరపోయినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. సంఘ సీఈవో, సిబ్బంది నిర్వాకం వల్లనే సంఘం పేరు, ప్రతిష్టలు దెబ్బతిన్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా పొలాలు అమ్మేసిన రైతులకు మరణించిన రైతుల పేరిట బాకీ ఉన్నట్లు సిబ్బంది నోటీసులు అందించడంతో మరణించిన రైతుల కుటుంబ సభ్యులు ఆశ్చర్యానికి గురై ఇదేమిటని ప్రశ్నించగా కుంటి సమాధానాలు చెబుతూ కాలం వెల్లబుచ్చుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, రాయితీలు వారి ఖాతాల్లో జమ చేయకుండా సంఘ అధికారి డ్రా చేసుకున్నాడని షేర్ క్యాపిటల్ కూడా డ్రా చేసుకున్నట్లు రైతులు, డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. మరణించి వారి పేరుతో నోటీసులు రావడంతో నోటీసులు తీసుకున్న వారు విచారణ కోసం సంఘానికి వెళ్లి వివరాలు కోరగా ఫైల్స్ లేవంటూ ప్రస్తుత సిబ్బంది చెప ్పడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిందని చర్చించుకుంటున్నారు. సంఘంలో పనిచేసే అధికారిణి తనపై అధికారులతో స్నేహబంధం ఉండడంతో అనేక విషయాలు వెలుగులోకి రాకుండా కప్పిపుచ్చుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రుణమాఫీ అయినప్పటికీ తీసుకున్న రుణాలు చెల్లించినప్పటికీ కొత్త రుణాలు తీసుకోనప్పటికీ రైతుల పేరున రుణాలు తీసుకున్నట్లు నోటీసులు రావడంతో, లేని వ్యవసాయ భూమికి, తీసుకోని రుణానికి ఎలా రుణాలు చెల్లించాలో అర్థం కాని పరిస్థితతి ఏర్పడిందని, దీనికి సంఘ సిబ్బంది సరైన సమాధానం చెప్పాలని రైతులు కోరుతున్నారు. గతంలో పనిచేసిన పాలక సిబ్బంది అధికారులపై సరైన నియంత్రణ లేకపోవడంతో ఇలా జరిగిందని, దీంతో సంఘ అధికారి పెత్తనం ఎక్కువైందని తన ఇష్టానుసారంగా సంఘాన్ని వాడుకున్నట్లు తన ఇష్టానుసారంగా వ్యవహరించినట్లు సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. రైతుల వద్ద వసూలు చేసిన వడ్డీలు ఎప్పటి కప్పుడు జమ చేయకపోవడం వలన రైతులకు రుణభారం పెరిగిందని దీంతో సహకార సంఘం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని చర్చించుకుంటున్నారు. గతంలో పనిచేసిన సీఈవో తన తప్పులను కప్పిపుచు ్చకోవడానికి సొంత గ్రామానికి చెందిన కొంత మంది డైరెక్టర్లతో అధికారులకు, ప్రస్తుత పాలక సిబ్బందిపై ఫిర్యాధులు చేయించి కొత్త డ్రామాకు తెరలేపారని పలువురు డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చోటుచేసుకున్న పరిణామాలపై కమీషన్ అధికారులు రికార్డులను స్వాధీనం చేసుకుని విచారణ చేస్తున్నారని, అధికారులు నివేదిక సమర్పించిన వెంటనే చర్యలు చేపడతామని డీసీవో శ్రీధర్ తెలిపారు.

# రోడ్డు వేశారు... కల్వర్టు మరిచారు

-ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం...
-కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం

కోదాడ రూరల్, జనవరి 31 ప్రభాతవార్త



కోదాడ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామనే ప్రకటన ప్రకటనలగానే ఉండిపోతుంది తప ్ప అమలులోకి తీసుకురావడం పాలకవర్గం, అధికారుల వల్ల కావడం లేదనేది మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షిసే ్త తెలిసిపోతుంది. మున్సిపల్ పరిధిలో జరిగే రోడ్డు నిర్మాణాలు, కల్వర్టు నిర్మాణాలు నాణ్యతా లోపంతో జరుగుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం పట్టణంలో సాధారణ విషయంగా మారింది. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించినప్పటికీ తమ బిల్లుల విషయంలో ఎలాంటి ఢోకా లేదని ఇంజనీరింగ్ విభాగం వారు చూసీచూడనట్లుగా వ ్యవహరిస్తూ తమకు చెల్లింపు జరుపుతారని కాంట్రాక్టర్లు బహిరంగంగానే చర్చించుకోవడం పట్టణ ప్రజలకు విస్మ యాన్ని కలిగిసుత ంది. ఇటీ వల మున్సి పల్ పరిధిలోని 19వ వార్డులో సీసీ రోడ్డును నిర్మించారు. అదే విధంగా రూ. 4 లక్షల వ్యయంతో డ్రైనేజి నిర్మించారు. సదరు కాంట్రాక్టర్ డ్రైనేజి నిర్మాణ సమయంలో ఆ పక్కనే ఉన ్న ప్లాట్ యజమాని సూచనల మేరకు రెండు అడుగుల మే పక్కకు జరిపి నిర్మించారు. ఇంజనీరింగ్ విభాగపు అధికారులు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలను నిత్యం పర్యవేక్షణ చేయాల్సి ఉండగా కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యానికి వదిలేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. కాంట్రాక్టర్ నిర్మించిన సదరు సీసీ రోడ్డుకు, డ్రైనేజి మీదుగా కల్వర్టును ఏర్పాటు చేయకపోవడంతో సంవత్స ర కాలంగా ఆ రోడ్డులోని కాలనీవాసులు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్స ర కాలం నుండి కల్వర్టు నిర్మించకపోవడంపై గుత్తేదారుడు, అధికారుల వైఖరిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ అధికారులు సదరు డ్రైనేజిపై కల్వర్టును ఏర్పాటు చేసి కాలనీవాసులకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## సాయి మందిరానికి రూ. 25 వేలు విరాళం

నడిగూడెం, జనవరి 31 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఒరుగంటి రవి రమా దంపతులు రూ. 25 వేలు విరాళం ప్రకటించినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. మంగళవారం విరాళాన్ని అందజేయగా దాతను ఘనంగా సన్మానించారు. దాతల సహకారంతో వంటశాల నిరా ్మణానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి భిక్షం, మహేష్, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్రుసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలకార్యక్రమం

కోదాడ రూరల్, జనవరి 31 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎ ర్రవరం, అల్వాలపురం, చిమిర్యాల గ్రామంలోని పశువులకు పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బ్రుసెల్లోసిస్ నివారణ టీకాలు వేసినట్లు మండల పశు వైద్యాధికారి నాగేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. 4 నుండి 8 నెలల వయస్సు గల దడ దూడలకు ఉచితంగా టీకాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బ్రుసెల్లోసిస్ వ్యాధి వల్ల ఆడ పశువుల్లో గర్భస్రావం ఏర్పడి సంతానోత్పత్తి కలగదనా ్నరు. రైతులు తమ పశువులకు ఈ టీకాను తప్పనిసరిగా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వెంకటేశ్వరరావు, అరుణ, సాయికృష్ణ, ఖాన్, శ్రీను, లక్ష ్మమ్మ, గోపాలమిత్రలు నాంచారయ్య, శ్రీనుప్రసాద్, వాలంటీర్ నాగుల్‌మీరా, రైతులు వీరయ్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు సంరక్షణలో అంగన్‌వాడీ టీచర్ల కృషి అభినందనీయం

కోదాడ రూరల్, జనవరి 31 ప్రభాతవార్త



మాతా శిశు సంరక్షణలో అంగన్‌వాడీ టీచర్ల కృషి అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తన వంతు కర్తవ్యంగా అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా గ్రామాల్లో అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు పక్కా భవనాలు, మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లల సమాజానికి అంగన్‌వాడీ టీచర్ల పనితీరు కీలక భూమిక అన్నారు. ఈ సందర ్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు చీరె సారెలు పెట్టి తోబట్టువులుగా ఆదరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, పిడి జ్యోతి పద్మ, నాయకులు కొండా సైదయ్య, కాసాని శ్రీనివాస్, కందరబోయిన వీరస్వామి, కల్లూరి పద్మజ, మైసా రమేష్, భట్టు శివాజినాయక్, నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సులోనే ప్రయాణం సురక్షితం

కోదాడ టౌన్, జనవరి 31 ప్రభాతవార్త

ఆర్టీసిలో ప్రయాణీకుల సౌకర్యార్థం కల్పిస్తున్న రాయితీలు, సౌకర్యాలను ప్రజలందరికీ తెలిసేలా ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కల్పిసు ్తన్న ప్రచార రథం. కళాజాత బృందం మంగళవారం కోదాడ పట్టణానికి చేరుకుంది. పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో కళాకారులు ఆట పాటలతో ఆర్టీసి గొప్పతనాన్ని ప్రజలందరికీ అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. గత అనేక సంవత్స రాలుగా ఆర్టీసీలో వృద్ధులకు, వికలాంగులకు, జర్నలిస్టులు, డయాలసిస్ రోగులకు, విద్యార్థులకు ఉచితంగా, రాయితీతో కూడిన సేవలను లాభాపేక్ష లేకుండా అందిస్తున్నామన్నారు. అనుభవం కలిగిన డ్రైవర్లచే సురక్షింగా వారి గమ్యస్థానాలకు చేర్చుతూ ప్రయాణీకుల ఆదరాభిమానాలు చూరగొన్న ఆర్టీసిని ప్రజలందరూ ఆదరించాలన్నారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరమైనదని తెలిపారు. ఆర్టీసి కల్పించే సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి ఉపేందర్, జీఎం రావు, వార్డెన్ మంగ్తా, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘ బంధం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు ఏవి



నూతనకల్, ప్రభాతవార్త:
సంఘ బంధం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘబంధ అద్యక్షురాలు పులుసు యమునా అధికారులను కోరారు. కూలీ పనులు చేసుకుంటూ ఒక్కో రూపాయి పోగు చేసుకుని గ్రూపులో పొదుపు చేసుకుంటున్న మహిళలు గ్రూపు ద్వారా పొందే లోన్ల విషయంలో పై అదికారులకు లంచం ఇవ్వనిదే లోన్ పొందే అవకాశం లేకుండా పోయిందని మహిళా సంఘం సభ్యులు లబోదిబోమని మొత్తుకుంటున్న సంఘటన మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో చోటుచేసుకుంది. సంఘ సంధం అధ్యక్షురాలు పులుసు యమున కొంతమంది మహిళా సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అద్యక్షురాలు అయిన యమునా ప్రమేయం లేకుండా ఏపీఎం, సీసీ, బుక్ కీపర్‌లు ముగ్గురు సంఘ బంధం నడుపుతున్నారని తెలిపారు. శ్రీనిది లోన్ల విషయమై గ్రూపు లీడర్లు నా వద్దకు వచ్చి లంచం అడుగుతున్నారని తెలుపగా నేను ఈ విషయమై ఆరా తీయగా మూడు సంవత్సరాల నుండి లంచాల బాగోతం జరుగుతున్నట్లు నాకు తెలియగా ఇదేమిటని నేను ఆ ముగ్గురికి ప్రశ్నించగా మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని ఎక్కువ మాట్లాడితే ఎస్సీ యాక్ట్ క్రింద కేసు పెడతామని బెదిరిస్తున్నారని అద్యక్షురాలు తెలిపారు.

శ్రీనిది లోన్ల విషయంలో లంచాలు తీసుకున్న రుజువులు కూడా ఉన్నాయని అవి శైలజ సంఘం పులుసు వెంకటమ్మ వద్ద 3000 రూపాయలు సరిత సంఘం పులుసు సుజాత వద్ద 5000 రూపాయలు తీసుకున్నారని ఇవే కాకుండా శ్రీనిది సమృద్ధి పొదుపు కట్టినా కూడా మళ్లీ కట్టాలంటూ సభ్యురాలు ఒక్కంటికి 7200 రూపాయలు అక్రమంగా వసూలు చేశారని, ఈ విషయమై ఏపీఎంకు రాతపూర్వకంగా పిర్యాదు చేసిన పట్టించుకోలేదని సంఘ బంధం డబ్బులు లెక్కలు చెప్పమంటే చెప్పడం లేదని ఏపీఎం, సీసీలకు చెప్పిన స్పందన లేకపోవడంతో గ్రామ సర్పంచికి తెలియజేయగా వారు అధికారులను అడిగినా వారిలో ఎలాంటి మార్పు లేదని అధికారులంతా అడిగినా వారిలో ఎలాంటి మార్పు లేదని అధికారులంతా నా చేతిలోనే ఉన్నారని బెదిరిస్తున్నారని తెలిపారు. గత 8 సంవత్సరాలుగా ఈ మండలంలోనే పనిచేస్తున్న అధికారిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. కాగా 2020 ధాన్యం కొనుగోలు చేసిన మాకు కమిషన్ దాదాపుగా 4,00,000 రూపాయలు వచ్చాయయి ఆ లెక్కలు ఇంతవరకు చెప్పలేదని, ఈ సంఘ బంధం లో 36 సంఘాలు ఉన్నాయని సంఘానికి సభ్యత్వ రుసుము 5000 రూపాయలు చొపుప్పన మొత్తం 36 సంఘాలకు 2,00,000 రూపాయలు అవుతాయని మా సంఘం ఏర్పడి 25 సంవత్సరాలు అవుతుందని ఈరోజుకి సంఘబంధంలో ఒక్క రూపాయి కూడా లేదని దీనిని కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మాకు తగిన న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ విషయమై కలెక్టరేట్లో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ డేలో కూడా తెలియజేయడం జరిగిందని అయినా కూడా ఎలాంటి స్పందన లేదని జిల్లా అధికారులు సైతం పట్టించుకోకపోతే మాకు దిక్కెవరని సంఘ సంభం సభ్యులు వాపోతున్నారు.

# రాహుల్ పాదయాత్ర సందేశాన్ని గ్రామగ్రామాన విస్తరిస్తాం

**. పాశం నరేష్‌రెడ్డి**

తిప్పర్తి,31జనవరి,ప్రభాతవార్త:
స్వార్థపర శక్తుల కుయుక్తులతో విచ్ఛిన్నమవుతున్న దేశాన్నిసమైఖ్యం చేయడానికి కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర సందేశాన్ని గ్రామగ్రామాన విస్తరిస్తామని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ టిపిసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా రాహుల్ పాదయాత్ర సందేశాన్ని హాత్‌సే హాత్‌జోడో అభియాన్ కార్యక్రమం ద్వారా గ్రామగ్రామాన ఇంటింటికి చేరవేయడానికి ప్రతి కార్యకర్తతో కలిసి కృషి చేస్తామన్నారు. రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జోడో పాదయాత్ర దేశవ్యాప్తంగా విద్యావంతులు, నిరుద్యోగులు యువత, వ్యవసాయదారులు కూలీలు తదితరుల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగిందని అన్నారు. దేశ సమైఖ్యత సందేశంతో సామాన్య ప్రజల జీవితాన్ని క్షణంగా అధ్యయనం చేసిన రాహుల్ గాంధీ పరిణతిచెందిన రాజకీయవేత్తగా రూపాంతరం చెందారని, శ్రీనగర్‌లో జరిగిన పాదయాత్ర ముగింపు సమావేశంలో రాహుల్ గాంధీ చేసిన ప్రసంగం ప్రజల హృదయాలను కదిలించేదిగా ఉందని అన్నారు. ఇది ముగింపు కాదు ఆరంభం మాత్రమేఅని చెప్పిన రాహుల్‌గాంధీ ప్రస్తుత బిజెపి మతతత్వ శక్తులకు దీటైన ప్రత్యామ్నాయంగా ప్రతిపక్షాలకు , ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నారని పాశం నరేష్‌రెడ్డి అన్నారు.

# ఆలేరు మున్సిపల్ అవిశ్వాసం



ఆలేరుటౌన్, ప్రభాతవార్త:
ఆలేరు మున్సిపాలిటీలో చైర్మన్ వస్పరి శంకరయ్య అవిశ్వాస తీర్మానం పెట్టడానికి 12 మంది కౌన్సిలర్‌లను చైర్మన్, 6వ వార్డు రాయపురం నర్సింహులు మినహా 10 మంది కౌన్సిలర్‌లు మంగళవారం యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీఆర్ఎస్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవితో సహా కౌన్సిలర్‌లు ఎర్ర దయమని, బేతి రాములు, దాసి నాగలక్ష్మీ, మోర్చాల సునీత, కందుల శ్రీకాంత్, జూకంటి శ్రీకాంత్, బీజేపీ కౌన్సిలర్ సంగు భూపతి, ఇండిపెండెంట్ సభ్యులు గుత్తా శమంతక రెడ్డి అవిశ్వాస పత్రం అందజేయడానికి పదిమంది కైన్సిలర్‌లు కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరారు. కానీ గతంలో కౌన్సిలర్‌లు కొందరు చైర్మన్ అవిశ్వాసం పెట్టడానికి తీర్మానాలు చేసి క్యాంపు రాజకీయాలు నడిపారు. ఈ పరిణామాలు ఎమ్మెల్యే గొంగిడి దంపతులు అమెరికాలో ఉన్న సమయంలో చోటుచేసుకున్నాయి. వారు అమెరికా నుంచి రాగానే అసంతృప్తి కౌన్సిలర్లతో చర్చించి బుజ్జగించంతో సద్దుమణిగింది. అంతే కాకుండా అప్పుడు అవిశ్వాస తీర్మానం పెట్టడానికి సమయం కూడా కాలేదు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హామీతో వెలుతిరిగినట్లు సమాచారం

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి





తిప్పర్తి,31జనవరి,ప్రభాతవార్త:
కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పి బిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్, తిప్పర్తి జెడ్‌పిటసి పాశం రామ్‌రెడ్డి, ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు అన్నారు. మంగళవారం మండలంలోని సిలార్మియాగూడెం గ్రామంలో సర్పంచ్ కవిత నరేందర్‌రెడ్డిలతో కలిసి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్నవారికి కంటివెలుగు ఒక వరం లాంటిదని, దేశంలో ,ఏ రాష్ట్రంలో చేపట్టనివిదంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని అన్నారు., కంటి సమస్యలు ఉన్నవారికి ఈ శిభిరాలలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల అద్దాలు, మందులు ఉచితంగా ఇస్తారని, గ్రామాలలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరికి కంటి చూపు ప్రధానమని, అంధత్వం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి ప్రతి గ్రామానికి కంటివెలుగు కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిదంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లోడంగి వెంకన్న, ఉప సర్పంచ్ చెదురుపల్లి శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ఫర్దూస్‌పర్కాదా, సూపర్వైజర్ శ్రీను, కంటి వైద్యులు షేక్ సలీం, ఏఎన్ఎం భవాని, అరుణ పాల్గొన్నారు.

## కెసిఆర్‌తోనే దేశ సమగ్రాభివృద్ధి: ఎమ్మెల్యే చిరుమర్తి



కేతేపల్లి31,జనవరి,ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి కెసిఆర్‌తోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలం చీకటిగూడెం, ఇప్పలగూడెం గ్రామంలో మంగళవారం నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని, వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించి, 30లక్షలతో సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమంకోసం ఆలోచించే ఒకే ఒక్క నాయకుడు కెసిఆర్ మాత్రమేఅని పేర్కొన్నారు. తెలంగాణలో కెసిఆర్ పాలనలోనే రాష్ట్రంఅభివృద్ధి చెందిందని, అదే సంకల్పంతో దేశాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు. కేంద్రంలోని బిజెపిని అడ్డుకునే శక్తి సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకే ఉందని, దేశంలోని ప్రతి రాష్ట్రం కెసిఆర్ సంక్షేమ పథకాలను అనుసరిస్తుందన్నారు. కెసిఆర్ ప్రధాని కావాలని యావత్ భారత ప్రజానీకం కోరుకుంటుందన్నారు.

## అందరి ఆశీస్సులతో మళ్లీ ఎమ్మెల్యే అవుతా: లింగయ్య



కేతేపల్లి31,జనవరి,ప్రభాతవార్త:
రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశిస్సులతో నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, అందరి ఆశిస్సులుఅందిస్తే మళ్లి ఎమ్మెల్యే అయి అనుకున్న పనులన్నీ పూర్తి చేస్తానని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో 15లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసిరోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ పాలనలోనే రాష్ట్రంలోని పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. .నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టామని, మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. అదేవిదంగా పెండింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించిన ఎస్.ఐ, ఎమ్ఆర్‌వో



హాలియా, ప్రభాతవార్త జనవరి 31:
ఉమ్మడి అనుముల మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్, అనుముల మండల తహసీల్దార్ మంగాలు మంగళవారం అవిష్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి అనుముల ఫోటో, వీడియో గ్రాఫర్ అధ్యక్షులు నడ్డి మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి కృష్ణ, ఉపాధ్యాక్షులు సంజీవరెడ్డి, సర్దార్‌నాయక్, కోశాదికారి లింగాల సైదులు, రవీందర్‌రెడ్డి, అస్లాం, రిషి వెంకట్‌రెడ్డి, మహేష్, సింగం నవీన్, విక్రమ్, నవీన్, పవన్, రఘు, మల్లయ్య, అనిల్, శ్రీను ఉమ్మడి అనుముల మండల యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌పికి వెంటనే క్షమాపణలు చెప్పాలి

చిట్యాల, జనవరి 31 ప్రభాతవార్త
బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తక్షణమే క్షమాపణలు చెప్పాలని బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. ఆర్‌ఎస్‌పిపై లేని పోని ఆరోపణలు చేస్తే రాబోయే రోజుల్లో రాజకీయ సమాధి తప్పదన్నారు.

# కోతుల బెడద...కుక్కల స్వైరవిహారం

**-గ్రామాల్లో పెరిగిన కోతుల, కుక్కల సంఖ్య-పట్టించుకోని పాలకవర్గాలు -బెంబేలెత్తుతున్న ప్రజలు**

*చిట్యాల రూరల్, జనవరి 31 ప్రభాతవార్త*

కోతులు, కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. ఒక వైపు కోతులు, మరో వైపు కుక్కలు రాత్రనక, పగలనకా భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ దడ పుట్టిస్తున్నాయి. కోతులు ఇళ్లలోకి ప్రవేశించి భయభ్రాంతులకు గురి చేస్తూ వస్తువులను





ఎత్తుకెళ్తున్నాయి. ఎక్కడ చూసినా అవి గుంపులు గుంపులుగా సంచరిస్తుండడంతో వారంతా భయాందోళనకు గురవుతున్నారు. రోడ్లపై రాకపోకలు సాగించే క్రమంలో ద్విచక్రవాహనదారులతో పాటు పాదచారుల వెంట పడుతూ తరుముతున్నాయి. ఈ క్రమంలో వాటి నుండి తప్పించుకోవడానికి భయంతో వెళ్తూ అదుపు తప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు. కుక్కలు ఇటీవల గొర్రెలు, మేకలు, గేదెలపై దాడి చేయడంతో మృత్యువాత పడగా ప్రజలు, చిన్నారులు సైతం వీటి బారినపడ్డారు.

**గ్రామాల్లో పట్టించుకునే వారే కరువు...**

కోతుల బెడదతో కుక్కల స్వైరవిహారంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు గతంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారిని రప్పించి వీటిని పట్టించేందుకు చర్యలు తీసుకున్నారు. కోతుల ఇబ్బందులు తీర్చేందుకు కొండముచ్చులను సైతం తెప్పించారు. అయినప్పటికీ వాటి తీవ్రత తగ్గలేదు. ప్రభుత్వం వాటి సంతతిని అరికట్టేందుకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి వాటిని సంరక్షించి అటవీ ప్రాంతాల్లో వదిలిపెట్టేందుకు దీనిని అందుబాటులోకి తెచ్చారు. అయితే గ్రామాల్లో తిరుగుతున్న కోతులను పట్టి తీసుకొచ్చే వారు లేక సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. పలు గ్రామాల్లో కుక్కల తీవ్రత కూడా అదే స్థాయిలో ఉంది. ఇవి పెద్ద ఎత్తున సంచరిస్తూ గ్రామాల్లోని చిన్నారులు, ప్రజలపైన దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. రాత్రి వేళల్లో రెడ్లపై గుంపులుగా తిరుగుతూ వాహనదారులు, పాదచారుల వెంట పడుతున్నాయి. మహిళలు, చిన్నారులు ఒంటరిగా ప్రయాణించే వారిపైనా దాడి చేసేందుకు దూసుకొస్తున్నాయి. పెద్దగా మొరుగుతుండడంతో అరుపులకు భయపడి పరుగు తీస్తున్నారు. ఇటీవల కుక్కల నివారణఖు చర్యలు తీసుకున్న కొందరు సర్పంచ్‌లపై అధికారులు చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాలకవర్గాలు కుక్కల జోలికి వెళ్లడం లేదు. దీంతో తమ భాదలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ప్రజలు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు దృష్టిసారించి ఇబ్బందులను దూరం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**నాలుగు నెలలు... 188 మందికి కుక్కకాటు..**

మండలంలోని గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాలతో పాటు పురపాలికలో కూడా వీటి బెడద తీవ్రంగా ఉంది. గతేడాది అక్టోబర్ నుండి జనవరి వరకు 188 మంది కుక్కల దాడిలో గాయపడ్డారు. గత నాలుగు నెలల్లో చిట్యాల పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో 108 మంది, వెలిమినేడు పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో 80 మంది కుక్క కాటుకు గురవగా యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేయించుకున్నారు. ప్రైవేట్ వైద్యుల వద్ద కూడా వ్యాక్సిన్ వేయించుకున్న వారు కూడా పదుల సంఖ్యలో ఉన్నారు.

**కుక్కల దాడిలో గేదెలు, గొర్రెలు మృతి....**

వెలిమినేడు గ్రామంలోని ఓ రైతు ఇంటి వద్ద కట్టేయగా మరో రైతు పొలం వద్దనున్న గేదులపై కుక్కలు దాడి చేసి చంపేశాయి. నేరడ గ్రామానికి చెందిన ఓ రైతు పశువుల కొట్టంలోని లేగ దూడపై కుక్కలు దాడి చేయడంతో మృతి చెందింది. వట్టిమర్తి గ్రామంలో రైతులకు చెందిన



రెండు గేదెలు మృత్యువాత పడ్డాయి. గుండ్రాంపల్లి, వనిపాకల గ్రామాలకు చెందిన రైతులు తమ వ్యవసాయ పశువుల కొట్టంలోని గొర్రెలపై దాడి చేయడంతో గొర్రెలు చనిపోయాయి. దీంతో ఆ పాడి రైతులకు, మూగ జీవాల పెంపకందారులకు వేల రూపాయలు నష్టం వాటిల్లినా పాలకవర్గ సభ్యులు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు.

**కుక్కల, కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలి: కంకల పర్వతాలు, జీవాల పెంపకందారుడు**

గుండ్రాంపల్లి గ్రామ శివారులోని మా గొర్రెల కొట్టంపై కుక్కలు దాడి చేసి 40 గొర్రెలను చంపేశాయి. దీంతో సుమారు రూ. 2.50 లక్షల వరకు నష్టం వాటిల్లింది. అలాగే గ్రామంలో కోతుల బెడద కూడా తీవ్రంగా ఉంది. ఇంట్లోకి చొరబడి వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. ఏమీ దొరకకపోతే వస్తువులను చిందర వందరగా పడేస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే తగిన చర్యలు తీసుకుని కుక్కలు, కోతులను నివారించాలి. మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలి.



# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

*చండూరు, జనవరి 31 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే తన లక్ష్యమని కస్తూరి ఫౌ ండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ పేర్కొన్నారు. మంగళవారం ఇడికుడలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో ప్రాథమిక పాఠశాలలో ఆధునికీకరించి, నేడు భవనానికి రంగులు వేసి బోరు ఏర్పాటు చేయగా కస్తూరి చరణ్ ప్రారంభించి మాట్లాడారు. 2017లో కస్తూరి ఫౌండేషన్ ప్రారంభించినప్పుడు విద్యారంగాన్ని సేవా రంగంగా ఎంచుకుని ఆరు సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. నేటి సమాజంలో వివిధ హోదాలో ఉన్న వాళ్లు గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని గుర్తు చేశారు. నేడు అలాంటి ప్రభుత్వ పాఠశాలలు మౌళిక వసతులు లేక విద్యార్థులు



ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామ యువకుల కోరిక మేరకు పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం భోదించేందుకు ఒక వాలంటీర్‌ను కస్తూరి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పేదరికంతో ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతోనే ఫౌండేషన్ ఆధ్వ ర్యం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మన ఊరి బడులను మనమే బాగుచేసుకోవాలని, తరగతి గదిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం ఉంటుందన్నారు. అనంతరం ఆయనను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గురువా రావు, సర్పంచ్ లింగయ్య, ప్రధనాఉపాధ్యాయులు పిల్లి యాదగిరి, ఎస్ఎంసి చైర్మన్ నస్రీన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, పంతంగి గిరి, ఓంకారం, నరేందర్‌రెడ్డి, మహేష్, నవీన్‌రెడ్డి, రామకృష్ణ, జహంగీర్, నవీన్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరీ సామాగ్రి, మైక్‌సెట్, అంగన్‌వాడీ విద్యార్థులకు ఆట వస్తువులు, గ్యాస్ స్టవ్, కుక్కర్ అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

## నేడు పాఠశాల భవనం ప్రారంభోత్సవం

*కనగల్, జనవరి 31 ప్రభాతవార్త*

మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కాశివారిగూడెం గ్రామంలో ఆధునికీకరించిన ప్రాథమిక పాఠశాలను నేడు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి మంగళవారం తెలిపారు. అనంతరం బుడమర్లపల్లి పాఠశాలలో మన ఊరు - మన బడి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పది పరీక్షలయ్యే వరకు ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టొద్దు

*చిట్యాల రూరల్, జనవరి 31 ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 3వ తేదీ నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ఉపాధ్యాయుల బదిలీలు చేపడితే విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని మధుయాష్కి యువసేన రాష్ట్ర కన్వీనర్ బత్తుల మల్లేష్‌గౌడ్ అన్నారు. పరీక్షలు పూర్తయ్యేంత వరకు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు వేసవి కాలంలో చేయాలని, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియలు నిలిపివేసి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం



*నాంపల్లి, జనవరి 31 ప్రభాతవార్త*

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన తల్లోజు వసంతాచారి, మారగోని మల్లయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి సోదరులు పార్థీవదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం ఒక్కొక్క కుటుంబానికి రూ. 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బెక్కం రమేష్, ఉపసర్పంచ్ ఆవుల వెంకటయ్య, వార్డు సభ్యులు గడ్డి పుల్లయ్య, పగిళ్ల అంజయ్య, సురిగి నరసింహ, బాల్దూరి రాము, దుబ్బ జనార్థన్, కృష్ణయ్య, నల్లపు మల్లయ్య, ఉరిపాక నరసింహ, దుబ్బ నరసింహ, బుషిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి



*నల్లగొండ టౌన్, జనవరి 31 ప్రభాతవార్త*

మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమంలో భాగంగా నేడు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పట్టణంలోని 35వ వార్డు పద్మనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కమలమ్మ పాఠశాల, అదే విధంగా 11వ వార్డు కతాలగూడలోని ప్రాథమిక పాఠశాలను మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి మున్సిపల్ సిబ్బందితో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాఠశాలలను ప్రారంభిస్తారని, పాఠశాలల ప్రారంభోత్సవానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలల్లో ఇరువైపులా మొక్కలు నాటాలని, శానిటేషన్ ఏర్పాటు చేయాలని, మైదానాన్ని ఇసుకతో నింపి విద్యార్థులు ఆటలు ఆడుకునేలా విధంగా తయారు చేయాలన్నారు. 47వ వార్డులో ఏర్పాటు చేసిన విద్యానగర్ అమృత్ పార్కును కూడా తనిఖీ చేశారు. పార్కును కూడా ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ ఎసిపి నాగిరెడ్డి, డీఈలు నరసింహారెడ్డి, వెంకన్న, ఏఈలు దిలీప్, రవీందర్, ప్రవీణ్, ఎస్ఐలు ముర్తుజా, శంకర్, జెపీవో ఖాదర్, ప్రధానోపాధ్యాయులు పరమేష్, హరితహారం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

*నిడమనూరు, జనవరి 31 ప్రభాతవార్త*

నిడమనూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రంజిత తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లకు, 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశానికై నోటిఫికేషన్ జారీ అయినందున ఫిబ్రవరి 15లోపు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. జనరల్ విద్యార్థులకు రూ. 200, ఎస్సీ, ఎస్టీ, బిసి, వికలాంగ విద్యార్థులకు రూ. 125 ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించి ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 16న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# ఊరిస్తున్న రుణమాఫీ నిధులు

## -ఉసురుమంటున్న అన్నదాతలు

## -బ్యాంకర్ల నుండి తప్పని వేధింపులు

గుండాల, ప్రభాతవార్త :

పంట రుణాలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ నాలుగేండ్లు గడిచి పోతున్న కార్యరూపం దాల్చకపోవడంతో అన్నదాతలు ఉసురు మంటున్నారు. 2018 డిసెంబర్ 11 లోపు పంట రుణాలు తీసుకున్న ప్రతి రైతు కుటుంబానికి ఒక లక్ష రూపాయలలోపు మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఏండ్లు గడిచిపోతున్న ఇచ్చిన హామీ నెరవేరకపోవడంతో రుణమాఫీ నిధులు జమ అవుతాయని కొండంత ఆశతో అన్నదాతలు నిరీక్షణలు చేస్తున్నారు. బ్యాంకర్లకు రుణమాఫీ జమ నోచుకోకపోవడంతో రైతుల సేవింగ్ ఖాతాలను హోల్డ్‌లో పెడుతున్నారు. ఫలితంగా దాన్నే నమ్ముకున్న డబ్బులు, రైతు బంధు నిధులు జమ అయిన నిధులతో తీసుకోకుండా పంట రుణాలు చెల్లించడం లేదని ఖాతాలను హోల్డ్‌లో పెట్టడంతో వ్యవసాయ రైతాంగం చెప్పులు అరిగేలా బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తూనే ఉన్నారు. ఇటీవల ప్రభుత్వం మాఫీ చేస్తా అన్న ఒక లక్షలోపు పంట రుణాలను నాలుగు విడుతలుగా చెల్లించేందుకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఇప్పటికే రూ.25వేల లోపు రుణాలను మాఫీ చేస్తున్నట్లు, అందుకు సంబంధించిన నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికి అనేక మంది రైతుల ఖాతాల్లో ఇప్పటికి మాఫీ నిధులు జమకు నోచుకోని సంఘటన ఈ ప్రాంత ంలో కోకొళ్లలు ఉన్నా యి. ఇదిలా ఉండగ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకంలో రూ.93,705 మంది రైతులు అర్హులుగా గుర్తించారు. అందుకు గాను ప్రభుత్వం నుండి సుమారుగా రూ.337 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. ఇందులో రూ.25వేల లోపు 43,608 రైతులకు గాను సుమారు రూ.35 కోట్ల నిధులను విడుదల చేయాల్సి ఉంది. కాగా 29,800ల మందికి గాను సుమారుగా రూ.120 కోట్ల నల్లగొండ జిల్లాలో, రూ.20,740 మంది, భువనగిరి జిల్లాలో రుణమాఫీ నిధుల్లో అర్హులుగా తేల్చారు. అందులో సుమారు రూ.65 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా రుణమాఫీ నిధుల విడుదలపై నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించి సకాలంలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి వ్యవసాయ రైతాంగానికి బాసటగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రుణమాఫీ నిధులు జమకు నోచుకోక ఒకవైపు, కొత్త రుణాలు పుట్టక ఒకవైపు అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్లాడుతున్న అన్నదాతలు బాసటగా నిలవాల్సిన బ్యాంకర్లు తీసుకున్న పంట రుణాలు చెల్లించడం లేదంటూ ఏకంగా లీగల్ నోటీసులు పంపించడంతో పాటు రైతుల సేవింగ్ ఖాతాలను హోల్డ్‌లో పెడుతున్నారు. ఫలితంగా ప్రభుత్వం ఇటీవల రైతుల ఖాతాల్లో జమ చేసిన రైతు బంధు నిధులను సైతం సంబంధించిన ఖాతాల నుండి డబ్బులు విత్‌డ్రా చేసుకోలేని దుస్థితి దాపరించినా కనికరం చూపే నాథుడే కరువయ్యాడు. వాస్తవంగా ప్రభుత్వం రూ.25వేల మాఫీ నిధులను ఏ రైతు ఖాతాల్లో జమ చేశారో వెల్లడించకుండా సంబంధిత బ్యాంకు అధికారులు తొక్కి పెడుతున్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నాంచుడి ధోరణిని అవలంభించకుండా సకాలంలో రుణమాఫీ నిధులను జమ చేసి వ్యవసాయ రైతాంగానికి చేయూతనివ్వాలని మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## అధ్వానంగా మారిన రోడ్ల పరిస్థితి

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



వలిగొండ, తొర్రూరు, హైద్రాబాద్ వెళ్ళే రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిగుంతల మయమై మట్టి రోడ్లను తలిపించేలా ఉన్నాయి. పెద్ద వాహనాలు వెళుతుంటే వెనుక నుండి వెళ్లే ద్విచక్ర వాహనదారులు వెళ్ళే పరిస్థితి లేదని రోడ్డుపై మట్టి దుమ్ము రేపుతుండడంతో ప్రయాణాలకు ఇబ్బంది ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ రోడ్డు తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో ఉండడం అభివృద్ధి భాగస్వామ్యం కాకపోవడం, అధికారులు పట్టించుకోకపోవడం ఇలాంటి దారుణ పరిస్థితి ఏర్పడిందని ఈ ప్రాంత వాసులు చెబుతున్నారు. ఇటీవల ఈ రోడ్డు జాతీయ రహదారి పరిధిలోకి వెళ్ళిందని మరమ్మత్తులు చేపట్టడానికి రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో లేదని ఈ ప్రాంత నాయకులు చెపుతూ పబ్బం గడుపుతున్నారు. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని చిర్రగూడూరు అనంతరం గ్రామాల మధ్య బిక్కేరు వాగు మండడంతో ఎడ్ల బండ్లపై ఇసుక తరలింపు సాగిస్తుండడంతో ఇసుక మట్టి రోడ్డుపై పడి ఇబ్బందిగా మారిందని ద్విచక్ర వాహనాలు జారి ప్రమాదాలు జరుగుతున్నాయని, ఏ ఒక్క అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి రోడ్లను తలపించేలా ఉన్న రోడ్డును కనీసం ఇసుక మట్టి తొలగించైనా ప్రజలకు ప్రయాణికులకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతం నుండి ఇసుక రవాణా ఎక్కువ మొత్తంలో సాగుతుండడంతో పరిమితికి మించిన లారీ లోడ్లు రోడ్డుపై వెళుతుండడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణానికి వీలు కాకుండా ఇబ్బందిగా మారిందని హైద్రాబాద్‌కు వెళ్ళాలంటే 30 కిలోమీటర్లు అదనంగా జనగామ మీదుగా వెళ్ళాల్సి వస్తుందని ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు.

## అకింతభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు

గుండాల, ప్రభాతవార్త :



విధులు నిర్వహించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి అంకిత భావంతో పనిచేసి ప్రజల ఆధరాభిమానులు చూరగొనాలని భువనగిరి డీఎల్‌పీవో కే.యాదగిరి, ఎంపీపీ తాండ్ర అమరావతిశోభన్‌లు అన్నారు. మంగళవారం వారు మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన భువనగిరి మల్లేశం వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మారుమూల గ్రామీణ ప్రాంతంలో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందడంలో భువనగిరి మల్లేశం ముందు వరుసలో నిలిచారని, ఆయనను ప్రతి ఉద్యోగి స్ఫూర్తిగా తీసుకోవాలని వారు కొనియాడారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, అఖిలపక్షాల నాయకులు, పూలమాలలతో ఆయన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎం.డీ.ఖలీల్, ఎండీవో శ్రీనివాస్, తహసిల్దార్ డీ.జ్యోతి, ఎంపీవో పైళ్ళ జనార్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్‌లు ధారా సైదులు, బొంగు శ్రీశైలంతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, చిన్నవరలక్ష్మి, పాల అబ్బులు, ఏలూరి రామిరెడ్డి,కొర్నా నరేష్, కుంచాల సుశీల, సంఫీు బాలకృష్ణ, సంఫీు అలివేలు వెంకటాద్రితో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగడప సబ్‌సెంటర్‌లో కంటివెలుగు కార్యక్రమం ప్రారంభం

మోత్కూరు, ప్రభాతవార్త :

మండలంలోని కొండగడప సబ్ సెంటర్ నందు మంగళవారం కంటి వెలుగు శిభిరాన్ని మున్సిపల్ చైర్మన్ మేఘారెడ్డి, 3వ వార్డ్ కౌన్సిలర్ లెక్కల సుజాత, 4వ వార్డ్ కౌన్సిలర్ ఎర్రబెల్లి యాదమ్మలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, డాక్టర్ హేమంత్‌కుమార్, పీహెచ్ఎన్ టీకేఆర్ లక్ష్మీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రధోత్సవం

### -పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మార్కండేయ స్వామి 46 వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రధోత్సవ కార్యక్రమం ఘనం నిర్వహించారు. సీతా వారి సేన ఆధ్వర్యంలో నిర్వహించిన రధోత్సవ కార్యక్రమంలో బాగంగా విమాన రధాన్ని సుందరంగా పూలతో అలంకరింపజేసి అనంతరం రధాంగ హోమం దిష్టికుంభం కార్యక్రమాలను నిర్వహించి, మేళతాళ మృతగతం వాయిద్యాల మధ్య మహిళా కోలాటాల ఆటలతో నగరపువీధుల గుండా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రథోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక వెంకటేష్, వైస్ చైర్మన్ బత్క లింగస్వామి, బిజెపి జిల్లా నాయకులు నరోత్తంరెడ్డి, ప్రత్యేక పూజా క్రార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంగల నీరాజనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, దేవరాయకుమార్, ఆలయ చైర్మన్ బడుగు చండికేశ్వర్, మహాజన సంఘ అధ్యక్షుడు సీత శ్రీరాములు, టీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు సీత వెంకటేష్, ఆలయ ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్, కార్యదర్శులు బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రమేష్, డైరెక్టర్లు పాలాది యాదగిరి, కర్నాటి భార్గవి, పట్నం పారిజాత, సీత వారి సేన నాయకులు సీత సత్యనారాయణ, సీత ఆంజనేయులు, సీతా దామోదర్, సీత భాస్కర్, సీత లక్ష్మణ్, సీతా పాండు,

## నిబంధనలకు విరుద్ధంగా నేతల విగ్రహం ఏర్పాటు చేయకూడదు

భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:

మంగళవారం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి గునిగంటి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పట్టణ కేంద్రంలో 55 సంవత్సరాల ఘనకీర్తి గల యువజన సంఘం నేతాజీ అని ఆయన తెలిపారు. స్వతంత్ర ఉద్యమానికే స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి నేతాజీ అని అలాంటి వ్యక్తి కాంస్య విగ్రహ ఏర్పాటులో ఎలాంటి పర్మిషన్లు లేవని ఇబ్బందులకు మున్సిపల్ అధికారులు, చైర్మన్ ఇబ్బందులకు గురిచేసారని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు నడి రోడ్డుపై ఎలాంటి పర్మిషన్లు లేకుండా నేతన్న విగ్రహ ఏర్పాటుకు పనులు చేస్తున్న ఎలాంటి అభ్యంతరాలు తెలియకపోవడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. కాగా కొండ లక్ష్మణ్ మెమోరియల్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆర్ అండ్ బి అధికారులకు నడిరోడ్డుపై ఎలాంటి అనుమతులు లేకుండా విగ్రహ ఏర్పాటుకు ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నించగా దీనితో ఆర్ అండ్ బి అధికారులు పనులు నిలిపివేయాలని స్థానిక పోలీసులకు ఆదేశించారు. దీంతో నేతన్న విగ్రహ ఏర్పాటుపై విస్తృత స్థాయిలో చర్చనడుస్తుంది.

## మహమ్మాయిదేవి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రధాన దేవాలయం మహ మ్మాయి దేవి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను మంగళ వారం ఆవిష్కరించారు. ఫిబ్రవరి 4 నుంచి 7 వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు అందరూ పాల్గొని దేవీ పరమేశ్వరుల అనుగ్రహాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చేపూరి రామ్మోహన చారి, కౌన్సిలర్ కుడికాల అఖిలబలరాం, ఉత్సవ కమిటీ అధ్యక్షులు నందిగామ కృష్ణచారి, ఉపాధ్యక్షులు రాఘవేంద్రాచారి, ప్రధాన కార్యదర్శి కిస్టోజు ప్రభాకర్‌చారి, కార్యదర్శి ఎర్రోజు, కోశాధికారి దేవరకొండ ఆనంద్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

### విజేతలకు బహుమతుల పంపిణీ

*డిండి, జనవరి 31 ప్రభాతవార్త*

గత వారం రోజులుగా డిండిలో జరుగుతున్న మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం ముగిశాయి. మండలస్థాయి పోటీల్లో సెమీ ఫైనల్లో ఎన్‌హెచ్‌పి గ్రూప్ శేషాయకుంట బబయ్యా గ్రూప్‌లు తలపడగా ఎన్ఎస్‌హెచ్ గ్రూప్ విజయం సాధించి ఫైనల్‌కు చేరుకోగా, ఫైనల్‌లో డిసిసి, ఎన్ఎస్‌హెచ్ గ్రూపులు తలపడగా ఎన్ఎస్‌హెచ్ గ్రూప్ విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో మోస్ట్ వ్యాల్యుబుల్ ప్లేయర్‌గా వి.వెంకటేష్, మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్‌గా కన్నీ, బెస్ట్ బౌలర్‌గా జయలు ఎంపికైనట్లు టిపిఎల్ రాష్ట్ర కమిటీ గౌరవాధ్యక్షులు డి.సురేష్, అధ్యక్షులు వరికుప్పల శేఖర్‌లు వెల్లడించారు. ఈమేరకు విజేతలకు ట్రోఫీతోపాటు మెమెంటోలను అందజేశారు. ఈకార్యక్రమంలో కమిటీ జనరల్ సెక్రటరీలు వి.సైదులు, వి.వెంకటేష్, జాయింట్ సెక్రటరీ వి.రాజు, డి.వినోద్, వి.మహేష్, కార్యనిర్వాహక సభ్యులు డి.హరీష్, డి.నవీన్, డి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి పర్యటన

*కట్టంగూర్, జనవరి 31 ప్రభాతవార్త*



నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య బుధవారం మండలంలో పర్యటించనున్నట్లు ఎంపిడిఓ పొరెండ్ల సునీత ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల యందు మన ఊరు మనబడి కార్యక్రమం కింద శంకుస్థాపనతోపాటు గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 7గంటలకు మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానం యందు కమ్యూనిటీహాల్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

*చింతలపాలెం జనవరి 31 ప్రభాతవార్త*



మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు మంగళవారం కోదండ రామాలయం కమిటి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివార్ల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ రంగస్థల కళాకారుల సంక్షేమసంఘం అధ్యక్షులు, సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ కళాబృందం వివిధ రకాల వేషధారణలతో, నృత్యాలతో భక్తులను అలరించారు. దేవతామూర్తుల వేషధారణల, నృత్య ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు కళాకారులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌కళాకారులు గోవిందు, సోమగాని రామన్న, సైకిల్ షాప్ వెంకటేశ్వర్లు, గొట్టెముక్కల రాములు, శ్రీను,రమేష్, రజిని తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో డయాలసిస్ సెంటర్ ప్రారంభించాలి

*నేరేడుచర్లరూరల్ జనవరి 31 ప్రభాతవార్త*

సూర్యపేట జిల్లా నేరేడుచర్ల మండలకేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించాలని డయాలసిస్ పేషెంట్లు నారాయణరెడ్డి, జానీ, పి.కృష్ణయ్యలు కోరుతున్నారు. నేరేడుచర్ల,పాలకీడు, గరిడేపల్లి,పెన్‌పహాడ్, అన్నారం తదితరమండలాలకు చెందిన ప్రజలకు సమీప దూరంలో డయాలసిస్ కేంద్రంలేకపోవడం వలన మూత్రపిండాల వ్యాధిగ్రస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేరేడుచర్లలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును, ముఖ్యమంత్రి కెసిఆర్‌ను, ఐటి శాఖ మంత్రికెటిఆర్‌ను కోరుతున్నారు.

## అంధత్వ రహిత తెలంగాణే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యం

*చింతలపాలెం జనవరి 31 ప్రభాతవార్త*



అంధత్వ రహిత తెలంగాణగా రాష్ట్రాన్ని చేయాలనే కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలుచేశారని ఎంపిడివో గా గ్యామానాయక్ అన్నారు. మంగళ వారం మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసినకంటి వెలుగు శిబిరంను ఆయన పరిశీలించి వైద్య సిబ్బందిని చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేయడంతోపాటు అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు పంపిణీ ప్రభుత్వ వైద్యసిబ్బంది అందిస్తారని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐకృష్ణారెడ్డి, వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

*చింతలపాలెం జనవరి 31 ప్రభాతవార్త*



సమాచార హక్కు రక్షణ చట్టంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి తహసిల్దార్ వాజిద్‌అలీ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు రక్షణ చట్టం అనేది ప్రజలకు ఒక ఆయుధంలాంటిదన్నారు. ఎటువంటి సమాచారం కావాలన్నా ఈ చట్టం ద్వారా ఒక దరఖాస్తు సంబంధిత అధికారికి ఇస్తే ఖచ్చితంగా సమాచారం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్‌కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ సంజీవరెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ ప్రసాద్,మండల అధ్యక్షుడు మోతీరాం, రాజశేఖర్‌రెడ్డి, ఆది తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంలోని హక్కులను కాపాడుకోవాలి

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 31 ప్రభాతవార్త*

రాజ్యాంగంలోని పౌరుల హక్కులను కాపాడుకోవాలని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ కోరారు. మంగళవారం లక్కవరం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు అండగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సౌజన్య నరేష్, ఎంపిటిసి,ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు ఆర్.సూర్యనారాయణ పాల్గొన్నారు.



## ట్యూటర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో అనాటమీ, ఫైసాలజీ, బయోకెమిస్ట్రీ, ఫార్మకాలజీ, ఫారెన్సిక్ మెడిసిన్ విభాగాలలో 3 సంవత్సరాల నిమిత్తం 18 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి నెలకు రూ.57,700 పారితోషికం చొప్పున కాంట్రాక్టు పద్ధతిని ఫిబ్రవరి 6న ఉదయం 11గంటలకు ప్రిన్సిపల్ వైద్యకళాశాల కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు జిఎంసి వెబ్‌సైట్ నందు జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.

## వ్యవసాయానికి నిరంతరంగా కరెంటు ఇవ్వాలి

*రామన్నపేట, జనవరి31 ప్రభాతవార్త*



మండలంలోని రైతాంగానికి పగటిపూట నిరంతరం 12 గంటలు కరెంటు సరఫరా చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విద్యుత్ ఏ.ఈ కార్యాలయం ఉదుట సి.పి.యం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతాంగానికి 24 గంటల కరెంటును సరఫరా చేస్తామని చెప్పి కనీసం 12గంటలు కూడా ఇవ్వడంలేదని, తోటలకు, ఇతర పంటలకు తడి కట్టుకోవడానికి 12గంటలు నిరంతరం సరఫరా చేస్తే రైతులకు అనుకూలంగా ఉంటుందని, కోతలు లేని కరెంటు అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.యం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గన్నెబోయిన విజయభాస్కర్, పాషం రాంరెడ్డి, ఎం.పి.టి.సి బడుగు రమేష్, బల్గూరి అంజయ్య, పిట్టల శ్రీనివాస్, బోళ్ళ వెంకన్న, రాపోలు ప్రభాకర్, మేకల జలేంధర్, పెండెం బ్రహ్మయ్య, ఎర్ర కాటమయ్య, పందుగ రాజమల్లు, కూనూరు గణేష్ పాల్గొన్నారు.

## పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

*నేరేడుచర్లరూరల్ జనవరి 31 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పదవీ విరమణ పొందిన ఉద్యోగులు కోరుతున్నారు. 2004 తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలలోనికి వచ్చి పదవీ విరమణ పొందిన వారికి పెన్షన్ విధానాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఇటీవల భారతదేశంలోని అనేక రాష్ట్రాలు పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా పెన్షన్ విధానాన్ని అముల చేయాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని తీర్పునివ్వడం గమనార్హం. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నారు. దేశానికే రోల్ మోడల్‌గా అనేక సంక్షేమపథకాలను అమలు చేస్తున్నతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ బంపర్ మెజార్టీతో కేంద్రంలో, రాష్ట్రంలో మెజార్టీ సాధించాలంటే సంక్షేమ పథకాలతోపాటు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## మాదవరంలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

*మేళ్ళచెరువు జనవరి 31 ప్రభాతవార్త*



మండలంలోని వేపలమాదవరం గ్రామంలో మంగళవారం రూ.8 లక్షల మండల పరిషత్ నిధులతో సిమెంట్ రోడ్డు పనులను ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునిత బాలరాజు, కొడల్‌రావు, మస్తాన్‌సాహెబ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పుట్టబోయే బిడ్డ నుండి వృద్ధుల వరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

*దేవరకొండ, జనవరి 31, (ప్రభాతవార్త):*

పుట్టబోయిన బిడ్డనుండి వృద్ధుల వరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పత్లావత్(పి) తండా, ఎల్లారెడ్డి బావి గ్రామాలలో మన ఊరు, మన ప్రభుత్వం, మన పథకాల కార్యక్రమంలో బాగంగా పత్లావత్ తండాలో రూ. 20 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు, రూ. 20 లక్షల వ్యయంతో చేపడుతున్న గ్రామపంచాయితీ భవనం నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎల్లారెడ్డి బావి గ్రామంలో రూ. 25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, రూ. 16 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామమ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. అలాగే రూ. 15 వ్యయంతో నిర్మిస్తున్న మిషన్ బగీరథ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి ఎల్లారెడ్డి బావి గ్రామం మీదుగా శాంతిగూడెం, కందుకూరు పిడ్బ్యుడి రోడ్డు వరకు రూ.3.25 కోట్ల వ్యయంతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎల్లారెడ్డి బావి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడుతున్నాయని, రైతులకు పెట్టుబడి సాయంగా రైతుబంధు, దురదృష్టవశాత్తు మరణిస్తే రైతు బీమా అందించడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని దళిత కుటుంబాలకు దళిత బంధు ద్వారా ఆర్థిక స్వయం సమృద్ధి, సంపద సృష్టించబడుతున్నదని, అదే విధంగా కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాలకు



నగదు సహాయం అందించబడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం గురుకుల విద్యాలయాల్లో, ప్రభుత్వ వసతి గృహాలలో సన్న బియ్యంతో పాటు పౌష్టికమైన ఆహారం అందిస్తూ మంచి విద్య అందించబడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గత పాలనలో రైతులు కరెంటు కోసం ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, కానీ ఇప్పుడైతే నాణ్యమైన ఉచితంగా నిరంతరం విద్యుత్ 24 గంటలు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు వైకుంఠదామాలు, డంపింగ్ యార్డులు, ట్రాక్టర్లు సౌకర్యం ఇవన్నీ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వచ్చినవే అని, గత ప్రభుత్వాలు నాయకులు గ్రామాల అభివృద్ధి గురించి ఎన్నడూ ఆలోచించలేదని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం ప్రజా సమస్యల పట్ల పూర్తిగా అవగాహన ఉన్నందున్న నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ బఘీరథ, ఆసరా పింఛన్లు, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, కేసీఆర్ కిట్, ప్రాజెక్టుల నిర్మాణం, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, మొదలగు అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాల ద్వారా నియోజకవర్గంలో అన్ని



గ్రామాల ప్రజలు కోట్ల రూపాయలు లబ్ది పొందుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వాటి గురించి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ప్రజల మధ్య కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీలు, నాయకుల గురించి చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. ఎల్లారెడ్డి బావి గ్రామస్తులు విద్యుత్ సమస్య, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై ఎమ్మెల్యేను కోరగా వారి కోరిక మేరకు ఎమ్మెల్యే నిధుల నుండి 10 లక్షలు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. విద్యుత్ సమస్య త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాద్, జడ్పిటీసీ మార్పాకుల అరుణసురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షులు కృష్ణయ్య, స్థానిక సర్పంచులు వంకుడావత్ రాజకుమార్, కొండ్రపల్లి శ్రీనయ్య, స్థానిక ఎంపీటీసీ పల్లె పర్వతాలు, ఉపసర్పంచ్ తోటకూరి వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, ఎంపీడీఓ ఆర్కే శర్మ, పంచాయతీరాజ్ ఏఈ శంకర్, కొమ్ము రామస్వామి, భూపతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రుక్మారెడ్డి, కదారి రాములు, కొమ్ము నర్సింహా, తూర్పాటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

---

# విధులకు హాజరుకావడం లేదంటూ ఏఈపై సీఈఓ ఆగ్రహం

### వార్షిక తనిఖీ కోసం మండల పరిషత్‌కు విచ్చేసిన జడ్పిసీఈఓ

*ఆత్మకూర్ఎస్, జనవరి 31, (ప్రభాతవార్త):*

మండలంలోని ఎదురు నిర్వహిస్తూ హాజరు మూమెంట్ రిజిస్టర్ లేని పంచాయతీ ఏఈపై జడ్పిసీఈఓ సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వార్షిక తనిఖీలో బాగంగా మండల పరిషత్ కార్యాలయానికి హాజరై మాట్లాడారు. మండల పంచాయితీరాజ్ ఏఈ మండల పరిషత్ లో హాజరు, మూమెంట్ రిజిస్టర్ లేకుండా మండలం నుంచి వేతనం ఎలా తీసుకుంటు న్నారని ఎంపీడీఓపై మండిపడ్డారు. జరుగున్నట్లు సమాచారం ఇచ్చినా హాజరు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పల్లె ప్రకృతి వనాల పరిరక్షణపై గ్రామ పంచాయితీలు శ్రద్ధ వహించాలన్నారు. పల్లె ప్రకృతి వనాల్లో శుభ్రం చేసి నీటి సదుపాయం కల్పించాలని కోరారు. అదేవిధంగా వర్మి కంపోస్టులను, స్మశాన వాటికలను వాడకంలోకి తేవాలని తెలిపారు. గ్రామాల్లో పనులు గుర్తించి ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయానికి 18 శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పార్కింగ్ గార్డెన్‌ను పరిశీలించారు. మండల పరిషత్ పరిధిలో ఏడాదికాలంగా నిర్వహించిన పనులు నిధుల సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఈఓ వెళ్లే ముందు పంచాయితీరాజ్ ఏఈ బాబురావు పరిషత్‌కు వచ్చారు. హాజరు, మూమెంట్ రిజిస్టర్ లేకుండా విధులు ఎలా నిర్వహిస్తున్నావని సీఈఓ ప్రశ్నించగా ఉన్నాయని ఏఈ బాబురావు సమాధానం ఇవ్వడంతో మండలంలో పనిచేసుకుంటూ డీఈ ఆఫీస్‌లో రిజిస్టర్లు ఎలా ఉంటాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుండి మండలంలో విధులకు సక్రమంగా హాజరు కావాలని రిజిస్టర్ లు ఇక్కడే ఉండాలని లేనిచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్ నాయక్, ఎంపీఓ సంజీవ, దయాకర్‌రెడ్డి, ప్రసాద్, స్వామి, జడ్పి సూపరేండెంట్ విజయలక్ష్మీ, బిందుమాదవి, వెంకట్, అనిఫ్, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన అవసరం

*మోతె, జనవరి 31, (ప్రభాతవార్త):*



భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఆర్ఐ మన్సూర్ అలీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల హక్కులు, చట్టాలు, అంటరానితనం నిర్మూలన, రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకొని వాటికి అనుగుణంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి అనిత వెంకటేశ్వర్లుగౌడ్, గ్రామ ఎంపీటీసీ, వీఆర్ఏ, ఆశ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, జనవరి 31 (ప్రభాతవార్త*



దివీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధి కోసం అందిస్తున్న తోడ్పాటు అభినంద నీయమని పలువురు సర్పంచులు అన్నారు. లింగోజిగూడెంలోని దివీస్ యాజమాన్యం కొయ్యల గూడెం గ్రామంలోని జెడ్పి, ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలల్లో మంగళవారం ఏర్పా టు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఇంచార్జ్ పావని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥శశిధర్ ఆధ్వర్యంలో సుమారు 580 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు జి.వెంకటేశ్వర్లు, యు.వంశీకృష్ణ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులున్నారు. అదే విధంగా కుంట్లగూడెంలో దివీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచు మిర్యాల పారిజాత గోపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డా॥శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ పాడి గేదెల కోసం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా పశువులకు, గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, అధికారులు ఎస్.సాయికృష్ణ, రైతులు పాడి రైతులు తదితరులున్నారు.

## బదిలీ కౌన్సిలింగ్‌లో డిఆర్పీలకు ప్రత్యేక పాయింట్లు కేటాయించాలి

*అనంతగిరి, జనవరి 31 (ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల బదిలీ కౌన్సిలింగ్‌లో డిఆర్‌పిలకు ప్రత్యేకంగా రెండు పాయింట్లు కేటాయించాలని సీనియర్ డిఆర్‌పి మహ్మద్ హమీద్ మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. విద్యా వ్యవస్థలో అమలయ్యే వివిధ రకాల ప్రణాళికలు విజయవంతంలో డిఆర్‌పిల కృషిని గుర్తించాలని కోరారు. సెలవు దినాల్లో సైతం శిక్షణలో పాల్గొని అనంతరం ఉపా ధ్యాయులకు శిక్షణ ఇచ్చి అనేక బోధనాభ్యసన పథకాల విజయవంతంలో డిఆర్‌పిల పాత్ర కీలకంగా ఉందని తెలిపారు. గత కౌన్సిలింగ్‌లో సైతం డిఆర్‌పిలకు రెండు పాయింట్లు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరించి డిఆర్‌పిలకు కౌన్సిలింగ్ పాయింట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతన డిసిపి రాజేష్ చంద్రకు సన్మానము

*చౌటుప్పల్, జనవరి 31 (ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జోన్ డిసిపిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాజేష్ చంద్రను మంగళవారం సమాచార హక్కు చట్టం -2005 జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ దబ్బటి శేఖర్ మర్యాద పూర్వకంగా డిసిపి కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు.

## నేడు లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం

*కట్టంగూర్, జనవరి 31 (ప్రభాతవార్త*



జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన మండల కేంద్రంలోని శ్రీశ్రీలక్ష్మీనారాయణ స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరగనున్నాయి. కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం లక్ష్మీనారాయణ హోమం, పూర్ణాహుతి, సువర్చల సహిత ఆంజనేయ స్వామికి అభి షేకం, ఆకుపూజ, వడమాల ధారణ, మూలవిరాట్లకు అభిషేకం, సావిగ్రహాల ఊరేగింపు, ఎదురుకోలు కార్యక్రమాలు నిర్వహించారు. నేడు జరగనున్న కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరవనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో మీలా వేణుమాధవ్, కోమటి నరసింహ, గుండు వెంకన్న, కోమటి భాస్కర్, కాపుగంటి గోపి, రెడ్డిపల్లి సైదులు, ఇల్లందుల రామ్మూర్తి, రాపోలు వెంకటేశ్వర్లు, కడవేరు కృష్ణవేణి పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**-ఐక్య పోరాటాల ద్వారా బూన్యాదిగాని కాలువను సాధిస్తాం**
**-బూన్యాదిగాని కాలువకు రూ.200కోట్లు విడుదల చేయాలి**
**-సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**




*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*
భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు బూన్యాదిగాని కాలువ సత్వరమే పూర్తి చేయాలని 200 మందితో నిరసన కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ .. ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న బూన్యాదిగాని కాలువను పూర్తి చేయాలని, బూన్యాదిగాని కాలువ కోసం రూ.200ల కోట్ల విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి హరీష్‌రావు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బూనాదిగాని కాలువ సత్వరంగా పూర్తి చేస్తే వేలాది ఎకరాలకు సాగునీరు అందించిన వారిమవుతామని, ప్రభుత్వ నిధులతో బూన్యాధిగాని కాల్వ పనులను వెంటనే పూర్తి చేయాలని గత 20 సంవత్సరాల నుండి పనులు పెండింగ్‌లో ఉన్న బూన్యాదిగాని కాల్వ ప్రభుత్వ నిధులతో వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు బున్యాదిగాని కాలువ పనులను పూర్తి చేయాలని, రైతు సమస్యల పరిష్కారం కోసం బూన్యాదిగాని కాలువ పనుల కోసం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక మార్లు పోరాటాలు నిర్వహించామని ఆయన అన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడం కోసం ప్రభుత్వ విప్ సొంత నిధులతో కాకుండా ప్రభుత్వం నుండి రూ.200 కోట్ల నిధులు మంజూరు చేయించి నాణ్యమైన కాలువ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం బునాది కాల్వ పనులను ప్రభుత్వ బడ్జెట్‌తో పూర్తి చేయాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్య నారాయణ, సీపీఐ మండల కార్యదర్శి జల్ది రాములు, మోట కొండూరు మండల కార్యదర్శి గాధగొని మాణిక్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కుసుమణి హరిశ్చంద్ర, చెక్క వెంకటేష్, ఏశాల అశోక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు పైళ్ళ యాదిరెడ్డి, కొల్లూరు రాజయ్య, సీపీఐ ఆత్మకూరు మండల సహాయ కార్యదర్శి జక్క దయాకర్‌రెడ్డి, మారుపాక వెంకటేష్, బొమ్మలరామారం మండల కార్యదర్శి వెంకటేష్, అడ్డగూడూరు రైతు సంఘం నాయకులు రవీందర్, జిల్లా మహిళా సంఘం గౌరవాధ్యక్షులు గుర్రం రాజమణి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఆత్మకూరు మండల సీపీఐ సీనియర్ నాయకులు సోలిపురం లింగారెడ్డి, మెరుగు మల్లేశం, సీపీఐ టౌన్ సెక్రటరి పురుషోత్తం, గ్రామశాఖ కార్యదర్శులు మారుపాక మల్లేష్, అంబోజు రాములు, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

*వలిగొండ, ప్రభాతవార్త :*



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన వంగాల అనుషకు మంజూరు అయిన రూ.60వేల చెక్కును బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బర్ల నాగార్జున మంగళవారం లబ్ధిదారులకు అందించారు. అదేవిధంగా మండలంలోని గోకారం గ్రామానికి చెందిన వాసం రాణికి మంజూరు అయిన రూ.33 వేల చెక్కును బిఆర్ఎస్ నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డీ.సలీం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎల్లంకి స్వామి, ఎం.డీ. కలీం, సత్యం, లక్ష్మయ్య, వెంకటేశం, జమాల్‌పూర్, నర్సోజి, కందారపు సురేష్, కాశమల్ల శేఖర్, శ్రీకాంత్, రమేష్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ కోరారు. మంగళవారం తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి సమస్యలు ఉన్నవారు ప్రతి ఒక్కరు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, సర్పంచ్ దొంకైన మల్లేష్, పిహెచ్సి డాక్టర్ సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ పద్మా దేవేందర్, సిహెచ్ఓ రాజయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కోంద్ర ముత్యాలు, మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోనె జహంగీర్, వార్డు సభ్యులు సింగం సర్వసతి, గోనె గణేష్, బోసు కృష్ణ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోటమర్తి అడ్డగూడూరు రోడ్డు పనులను వేగవంతం చేయాలి

*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*



అడ్డగూడూరు మండలం కేంద్రానికి వెళ్లడానికి లింకు రోడ్డు లేకపోవడంతో పలు గ్రామాల నుండి ప్రజలు మండలానికి పనుల నిమిత్తం వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో పలుమార్లు ఎంపీ, ఎమ్మెల్యేలకు విన్నవించగా 30 ఏళ్ళ సహకారమై అడ్డగూడూరు -కోటమర్తి రోడ్డు ప్రధానమంత్రి రోజ్గార్ యోజన కింద మంజూరు కావడం, శంకుస్థాపన చేయడం జరిగింది. సుమారు 6 నెలల కాలం గడుస్తున్న సదరు కాంట్రాక్టర్ కాలయాపన చేస్తూ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అడ్డగూడూరు మండలానికి వెళ్ళే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ వేసవి కాలం నాటికైనా రోడ్డు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మాధపూర్ మల్లన్నకు ప్రత్యేక పూజలు చేసిన బీర్ల అయిలయ్య

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం మాధపూర్ గ్రామంలో అంగరంగ వైభోపేతంగా నిర్వహిస్తున్న శ్రీ భ్రమరంభ మల్లికార్జున స్వామీ వారి బ్రహ్మోత్సవాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం యాదగిరిగుట్టపైకి ఐదు లిఫ్టులు ఏర్పాటు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి భక్తులకు మరిన్ని సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. గుట్ట కింద నుంచి నేరుగా కొండపైకి భక్తులు వెళ్లేలా ఐదు లిఫ్టులను నిర్మించున్నారు. ఒక్కో లిఫ్టులో ఒకేసారి 25 నుంచి 35 మంది వెళ్లేఆ ప్రణాళిక రూపొందిస్తున్నారు. లిఫ్టుల నుంచి పైకి వెళ్లిన తర్వాత నేరుగా క్యూ కాంప్లెక్స్‌కు ప్రత్యేకంగా కారిడార్ ఏర్పాటు చేయనున్నారు. కారిడార్ మీదుగా క్యూ కాంప్లెక్స్, ఆలయం వరకు చేరుకోవచ్చు, అటు నుంచి డైరెక్ట్‌గా దర్శనానికి వెళ్లవచ్చు, లిఫ్టుల ఏర్పాటు కోసం పనులు మొదలు కానున్నాయి. ప్రస్తుతం విజయవాడ దుర్గమ్మ ఆలయం, అన్నవరం గుడిలో ఈ తరహా లిఫ్టులు ఉన్నాయి. లిఫ్టులు అందుబాటులోకి వస్తే సాధారణ భక్తులతోపాటు దివ్యాంగులు, వృద్ధులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

**-రూ.25కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు**

గుట్ట కింద ఉత్తర భాగంలో ఐదు లిఫ్టుల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం, ఇందుకు రూ.25కోట్ల దాకా అవసరం. లిఫ్టుల నుంచి క్యూ కాంప్లెక్స్ వరకు కారిడార్ ఉంటుంది. అక్కడి నుంచి క్యూ కాంప్లెక్స్ ద్వారా స్వామి వారి దర్శనానికి చేరుకోవచ్చు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే తదుపరి పనులు ప్రారంభిస్తామని అధికారులు వివరించారు.

## డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*



మండలంలోని ఉప్పల్‌పహాడ్ గ్రామంలో మంగళవారం ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమాల కోసం పాటుపడుతుందని అన్నారు. పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, దళితులు మూడెకరాల భూమిని ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ, రైతుబంధు, రైతు భీమా పథకాలతో ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఈ ప్రాంతానికి సాగునీటి సౌకర్యం కల్పించే బున్యాదిగాని కాలువ నిర్మాణాన్ని సొంత నిధులతో చేపట్టి త్వరలో రైతులకు సాగునీరు అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఉప్పల్‌పహాడ్‌లో డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, సర్పంచ్ ఏ.లలిత, ఎంపీటీసీ ఎం.వెంకటేశ్వర్లు, తహసిల్దార్ ఎం.జయమ్మ, ఎంపీడీవో యాదగిరి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఏనుగు దయాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యాసా ఇంద్రారెడ్డి, అంజాల వెంకటేశం, జీ.రమేష్, సోలిపురం అరుణ, బాసిబోయిన ఉప్పలయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పౌరు హక్కులపై అవగాహన ఉండాలి

*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*
అడ్డగూడూరు మండల పరిధిలోని చౌళ్ళరామారం గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దర్శనాల అంజయ్య మాట్లాడుతూ .. పౌరులందరికి రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు. ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టరీత్యా నేరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మనగోటొ జోజి, ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్‌లు నిరీక్షణ, కవిత, విఆర్ఏ మల్లేష్, ఆశ్యా కార్యకర్త స్వప్న, తలపాక మహేష్, మందుల మహేష్, సోమన్న, మనోజ్, మహేందర్, శ్రీకాంత్, గ్రామపంచాయతీ వర్కర్స్ మల్లేష్, యాదగిరి, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

నడిగూడెం, జనవరి 31 (ప్రభాతవార్త)



మండలంలోని రామాపురం గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ అస మానతలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దురాచారాలను రూపుమాపాలన్నారు. ఆర్థిక అసమానతలు లేనప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. పౌర హక్కుల దినోత్సవ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనసూర్యమ్మ, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎస్ఐ ఏడుకొండలు, ఎంపీవో లింగారెడ్డి, ఆర్ఐ సరస్వతి, ఏపీఎం రామలక్ష్మి, ఏపీవో నగేష్, పంచాయితీ కార్యదర్శి కళావతి, డైరెక్టర్ కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశాలకు ధరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, జనవరి 31 (ప్రభాతవార్త)

మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ షరీఫ్ తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లకు, 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశానికై నోటిఫికేషన్ జారీ అయినందున ఫిబ్రవరి 15లోపు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. జనరల్ విద్యార్థులకు రూ. 200, ఎస్సీ, ఎస్టీ, బిసి, వికలాంగ విద్యార్థులకు రూ. 125 ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించి ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 16న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

నడిగూడెం, జనవరి 31 (ప్రభాతవార్త)



జిల్లా ఎల్లా ఆధ్వర్యంలో సూర్యాపేటలో నిర్వహించిన స్పెల్ విజర్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలలో మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల, కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. ఎస్‌కె నాజ్మీన్, ఎస్‌కె హఫీజా, జి. సంతోష్, డి. సాయికుమార్‌లు బహుమతులు గెల్చుకోగా ఏఎంవో జనార్ధన్ చేతుల మీదుగా మంగళవారం బహుమతులు, ప్రశంసా పత్రా లను అందుకున్నారు. విజేతలను ప్రధానోపాధ్యాయుడు, ఎల్లా కన్వీనర్ యలమర్తి శౌరి, కోకన్వీనర్ డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు అభినందించారు. మరిన్ని బహుమతులను గెల్చుకోవాలని ఆకాంక్షించారు.

## గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నడిగూడెం, జనవరి 31 (ప్రభాతవార్త)



పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని వల్లాపురం గ్రామంలో మంగళవారం పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. 176 పశువులకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు ఎన్. రవికుమార్, బి. అఖిల, సిబ్బంది కరుణాకర్‌రెడ్డి, యాదగిరి, రామకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

### ఈ నెల 13న జాతీయ రహదారి దిగ్బంధం

కోదాడ టౌన్, జనవరి 31 (ప్రభాతవార్త)



ఫిబ్రవరి 13న జరిగే హైద్రాబాద్ - విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమానికి మాదిగ, మాదిగ ఉప కులాలు కలిసి రావాలని మహజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని స్థానిక త్రివేణి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మాదిగ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని అనేక ఎన్నికల్లో హామీ ఇచ్చి నేటి వరకు హామీలను అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. లోక్‌సభ, రాజ్యసభలో సంపూర్ణ మెజార్టీ ఉండి అనేక బిల్లులను ఆమోదిస్తూ 24 గంటల్లోనే చట్టాలు చేస్తూ మాదిగల సమస్యల పట్ల మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఫిబ్రవరి 13న ప్రధాని మోదీ రాక సందర్భంగా జరిగే జాతీయ రహదారి దిగ్బంధంలో మాదిగ, ఉప కులాలు యావత్ జాతి రోడ్డెక్కి రహదారి దిగ్బంధనం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 15 నుండి అన్ని జిల్లా కేంద్రాల్లో హరిగోస పేరుతో నిరసన దీక్షలు చేపట్టి వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ నియోజక వర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజు, వడ్డేపల్లి కోటేష్, సిద్దెల శ్రీను, కొండపల్లి ఆంజనేయులు, కొత్తపల్లి అంజయ్య, వడ్డేపల్లి రామకృష్ణ, పుల్లూరి ఏసోబు, లంజపల్లి శ్రీను, పిడమర్తి వెంకట్రావ్, మల్లెపంగు నూరిబాబు, దున్నా అభిమన్యు, ఏపూరి సత్యరాజు, గోపి, బండి చిన్నకోటయ్య, పిడమర్తి చిన్న వెంకట్రావ్, తాళ్లపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి

మునగాల, జనవరి 31 (ప్రభాతవార్త)



ఆర్టీసిలో ప్రయాణీకుల సౌకర్యార్థం కల్పిస్తున్న రాయితీలు, సౌకర్యాలను ప్రజలందరికీ తెలిసేలా ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్న ప్రచార రథం, కళాజాత బృందం మంగళవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెంకు చేరుకుంది. గ్రామంలోని ప్రధాన కూడలిలో కళాకారులు ఆట పాటలతో ఆర్టీసి గొప్పతనాన్ని ప్రజలందరికీ అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. జిల్లా బహుజన నాయకులు రాయిరాల సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజలు ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించడం క్షేమం కాదన్నారు. ఆర్టీసి అధికారులు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఆర్టీసీలో వృద్ధులకు, వికలాంగులకు, జర్నలిస్టులు, డయాలసిస్ రోగులకు, విద్యార్థులకు ఉచితంగా, రాయితీతో కూడిన సేవలను లాభాపేక్ష లేకుండా అందిస్తున్నా మన్నారు. అనుభవం కలిగిన డ్రైవర్లచే సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చుతూ ప్రయాణీకుల ఆదరాభిమానాలు చూరగొన్న ఆర్టీసిని ప్రజలందరూ ఆదరించాలన్నారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరమైనదని తెలిపారు. ఆర్టీసి కల్పించే సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భిక్షం, కృష్ణ, కళాకారుల బృంద సభ్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మునగాల, జనవరి 31 (ప్రభాతవార్త)




మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సీతానగరం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం హెల్త్ సూపర్‌వైజర్ వినోద, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ అధ్యక్షతన గ్రామ సర్పంచ్ పుల్లూరు ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ఈ శిబిరంలో 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అవసరమున్న వారికి మందులు, కళ్లద్దాలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఫిబ్రవరి 3వ తేదీ వరకు గ్రామంలో కంటి వెలుగు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ వైష్ణవి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎఎన్ఎంలు పద్మ, పావని, శిరీష, ఆశా వర్కర్లు నాగమ్మ, జ్యోతి, భాగ్యలక్ష్మి, సుధారాణి, లక్ష్మీ, మాణిక్యమ్మ, ఉపసర్పంచ్ ప్రియాంక, కార్యదర్శి శ్వేత, వార్డు సభ్యులు కొల్లు వెంకటేశ్వరరావు, శ్రీలత, స్వప్న, నాగరాజు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన


మద్దిరాల, జనవరి 31, (ప్రభాతవార్త):

మంగళవారం మండల కేంద్రంలో మండల బాలికల గురుకుల పాఠశాల నిర్మాణం కోసం కొత్తగా నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనం దగ్గరలో ఉన్న స్థలంను జిల్లా రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల అధికారులు వార్డు సభ్యులు రాంపాక నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

అర్వపల్లి, జనవరి 31, (ప్రభాతవార్త):



ఉత్తమ ఏఎన్ఎం అవార్డు పొందిన కాసర్లపాడు గ్రామానికి చెందిన ఏఎన్ఎం నాగరాణిని మంగళవారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓకే జిల్లా ప్రధాన కార్యదర్శి పాస్టర్ కే లోతు చంద్రశేఖర్, మండల అధ్యక్షులు శ్రీ దామోదర్‌పాలు, గౌరవ అధ్యక్షులు ఆర్ దానియేల్, సలహాదారులు జీవరత్నం, బిక్షమయ్య, శ్యాంసుందర్, కార్యవర్గ సభ్యులు ఎం ఎజ్రాకే ఏసు పాదం, సిహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం

పెన్‌పహాడ్, జనవరి 31, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మంగళవారం పశువైద్య, పవుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 56 పశువులకు గర్భకోశ వ్యాదులకు, 20 ఆడ దూడలకి బ్రుసెల్లా టీకాలు, 10 కుక్కలకు యాంటీ రెబీస్ టీకాలు వేయడం జరిగిందని పశువైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి, డాక్టర్ డి. శ్రీనివాస్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై, ఈ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల పశువులకు సకాలంలో చూడి కట్టించడం వల్ల రైతులు పొందే లాభాల గురించి, పశువుల పోషణలో పచ్చివేత యొక్క అవశ్యకతను తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ భైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన వహించగా ఈ కార్యక్రమంలో పశువైధ్యాదికారిణి డా.జయసుద, శ్రీజ, యర్రం శెట్టి కిరణ్‌కుమార్, కోట పహాడ్, పశువైధ్యాదికారి వెంకన్న, పాల్గొని పశువులకు వైద్యం అందించారు. శ్రీనివాస్‌రెడ్డి స్వరూప్, గోపామిత్రులు వెంకన్న, సైదులు, జుబేద్, ఇమామ్, సంతు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి రోడ్డు పనులు

### తరుచూ ప్రమాదాలు

ఆత్మకూర్‌ఎస్, జనవరి 31, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయం వద్ద 15 రోజులుగా రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతుండగా అసంపూర్తిగా చేసిన పనుల కారణంగా తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రోడ్డు పనులు కొంత మేర చేసి వదిలి వేయడంతో ఆ గుంతలో పడి రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. కనీసం సీసీ రోడ్లు వెంట గుంతలలో మట్టిపోయక పోవడంతో ప్రమాదాలకు గురి అవుతున్నారు. గుడి ముందురోడ్డు వెడల్పు పనులను అసంపూర్తిగా వదిలేసి ఇతర ప్రాంతాలలో చేయడం కారణంగా ఈ పనులు వదిలేసిన ప్రాంతంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన బడుతున్నారు. ఒక్క మంగళవారం రోజే ఇద్దరు ఆ గుంతల్లో పడిగాయాల పాలయినట్లు స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

## ఆర్ధీక సహాయం అందజేత

నూతనకల్, జనవరి 31, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మిర్యల గ్రామానికి చెందిన వరికుప్పల శాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం పదివేల రూపాయల ఆర్ధీక సాయం సర్పంచ్, పీఎసీఎస్ ఛైర్మన్ కనకటి సునీత వెంకన్నలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఎంపీపీ జక్కి పరమేస్, ఆలయ ఛైర్మన్ పల్ల వెంకన్న, ఉపసర్పంచ్ మన్యం రమేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు పెద్దింటి మదుపాముల నగేష్, మన్యం శంకర్, లింగయ్య, దాసరి సైదులు, సంతు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మూసిన మిల్లులను వెంటనే తెరిపించాలి

హుజూర్‌నగర్ జనవరి 31 ప్రభాతవార్త



పట్టణంలోని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు స్థానిక బిఆర్ఎస్‌కెవి కార్యక్రమంలో చింతకాయల మల్లయ్య అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఐఎఫ్‌టియు, బిఆర్ఎస్‌కెవి, ఐఎన్‌టియుసి, సిఐటియు, టిఎన్ టియుసి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి హమాలీ కార్మిక సంఘం గౌరవఅధ్య క్షుడు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైస్‌మిల్ యజమానులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తు నా న్నరని, మిల్లులను మూతపెట్టి కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని, మూత పెట్టిన మిల్లులను వెంటనే తెరవాలని, రోడ్డున పడ్డ కుటుంబాలను ఆదుకోవాలని, ప్రభుత్వం కల్పించిన అన్ని రాయితీలను, సౌకర్యాలను పొందుతూ స్వలాభాల కోసం మిల్లులను మూతపెట్టడం, ప్రజాధనాన్ని దుర్వి నియోగం చేయడం సరైందికాదన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్‌కెవి నియోజక వర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ మాట్లాడుతూ కార్మికుల ఉపాధిని కాలరాసిన విషయాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి,స్థానిక శాసనసభ్యుని దృష్టికి తీసుకు వెళతామని, మిల్లులలో పని చేస్తున్న కార్మికుల కు వెంటనే ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐన్‌టిసి నాయకులు చలిగంటి జానయ్య,పార్ధబోయిన గురవయ్య, మనె న్నం పెదనాగేశ్వరరావు, మట్టపల్లి, చిననాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్ట్‌లందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి

హుజూర్‌నగర్ జనవరి 31 ప్రభాతవార్త



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్‌ల యూనియన్ అనుబంధ మండల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, టియుడబ్ల్యుజెహెచ్ 143 అధ్యక్షులు త్రిపురం రమేష్‌రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు దొంతగాని రాజారమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో టియుడబ్ల్యుజె యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఎస్‌కె.జానీపాషా, నక్క నరేష్‌గౌడ్‌లకు సభ్యత్వాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో హుజూర్‌నగర్‌లో అర్హులైన జర్నలిస్ట్‌లందరికీ ఇండ్ల స్థలాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టి మండల కమిటీలను ఏరాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజెహెచ్ 143యూనియన్ అనుబంధ చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కార్యదర్శి కామళ్ల క్రాంతి, జిల్లా నాయకులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పండ్ల నాగరాజుగౌడ్, బెక ం శ్రీనివాస్, వటి కూటి మహేష్,టియుడబ్ల్యుజెహెచ్- 143 ఉపాధ్యక్షులు మల్లెంపల్లి శివభిక్ష ం, జర్నలిస్ట్‌లు తండు వెంకన్నగౌడ్, లక్ష్మణ్‌బాబు, మహేష్, విజయ్, కిరణ్, నాగప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## పేదలకు సహాయం చేసినపుడే ప్రజలలో గుర్తింపు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 31 ప్రభాతవార్త



సమాజంలో పేదలకు సహాయం చేసినపుడే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ సుందరి కిరణ్‌కుమార్, వా ్యపారవేత్త నల్లమల సుబ్బారావు అన్నారు. హుజూర్‌నగర్‌కు చెందిన ఎన్‌ఆర్‌ఐ నల్లమల చంద్రమౌళి అమెరికాలో అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. మంగళవారం ఆయన సే ్నహితుడు పొట్టుముత్తు రామనాధ్ సాగర్ కుమారుడు ఎన్‌ఆర్‌ఐ విజయానందసాగర్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆస్పత్రి ఆవరణలో పేదలకు సుమారు 300మందికి అన్నదాన కార్యక్రమం ఏరా ్పటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ హుజూర్‌నగర్‌లో పుట్టి పెరిగి చదువుకున్న నల్లమల చంద్రమౌళి అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించిఎంతోమందికి ఉద్యోగావకాశాలు కల్పించారని అన్నారు. ఆయన అనారోగ్యంతో మృతిచెందటం అత ్యంత బాధా కరమని అ న్నారు. ఈ కార ్యక్రమంలో మున్సి పల్ కమీషనర్ ఓరుగంటి నాగేశ్వరరావు, వీర్లపాటి గాయత్రి భాస్కర్, అమరబోయిన గంగరాజు, పొట్టుముత్తు విశ్వకాంత్, ఇందిరాల రామకృష్ణ పాల్గొన్నారు.

## గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సమావేశం

గరిడేపల్లి జనవరి 31 ప్రభాతవార్త



మండలంలోని రాయినిగూడెం గ్రామంలో మంగళవారం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్స వం సందర్భంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ జక్కంపూడి కార్తీక్, ఎస్‌ఐ కోమిరెడ్డి కొండల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా అంటరానితనం, వివక్షత, సహపంక్తి భోజన కార్యక్రమాలలో ఏమైనా కులవివక్షత, దేవాలయంలో ప్రవేశాలకు ఆటంకాలు ఉన్నచో,ఎవరైనా కులం పేరుతో దూషించినచో గ్రామంలో రెండు గ్లాసుల విధానం జరిగినా తెలియ జేయాలన్నారు. అనంతరం కళ్యాణలక్ష్మి పథకం,రేషన్‌కార్డులు, పింఛన్‌లు, బాల ్యవివాహాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోసపాటి స్వరూపబిక్షం, ఎంపిటిసి బాల్దూరి సందీప్, వార్డు మెంబర్ శివభిక్షం, వీఆర్‌ఏ విజయలక్ష్మి, పిడమర్తి నాగరాజు, వెంకన్న,కడప సుధాకర్, మాతంగి తిమోతి, దోసపాటి ముత్తయ ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ ఎన్నిక

అర్వపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కాసర్లపాడు గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ ఎన్నిక మంగళవారం జరిగింది. అద్యక్షుడిగా కనుకు రమేస్, ఉపాధ్యక్షుడిగా ఈర్ల నర్స య్య, కార్యదర్శిగా చాగంటి రమేష్, డైరెక్టర్లుగా సిహెచ్ ముత్తయ్య, కే. యాదగిరి, జే. ఉపేందర్, కె. కాసీం, జి. వెంకన్న, కె. రమేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతిరాణి, కార్యదర్శి శ్రీనివాస్ రాజు, ఎన్నికల అధికారి రవికుమార్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, మత్స్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర పోస్టర్ ఆవిష్కరణ

*పెన్‌పహాడ్, జనవరి 31, ప్రభాతవార్త:*

శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వాముల జాతర ఉత్సవాలు మండల పరిధిలోని, చీదెళ్ల గ్రామంలో పిబ్రవరి 5 నుండి 11 వరకు జరగనున్నాయి. జాతర వాల్ పోస్టర్ను సోమవారం ఎంపీపీ నెమ్మాది బిక్షం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమదికిలాండ కోటి బ్రహ్మాండ నాయక కలియుగ ప్రత్యేక్ష దైవమైన సకల పాపముల విముక్తికై నియమా నిష్టలతో శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి మొక్కుతే కొంగుబంగారంలా వరాలిచ్చే దేవుళ్లని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్నా సీతారాంరెడ్డి, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, మండల టీఆర్ఎస్ యువజన సంఘం అద్యక్షులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, దేవాలయ ఉపచైర్మన్ రాజీవ్ గాంధీ, కొండమీది పిచ్చయ్య, చిన్నపంగి తిరుపతయ్య, గొబ్బి రమేష్, కోశాదికారి జాల సైదులు, కమిటీ సభ్యులు గోవిందు, వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, కీర్తి వెంకట్‌రావు, గోపయ్య, గోపి ఆర్‌ఎంపీ పందుల



నాగరాజు, చాంద్, వెంకటేష్, బ్రహ్మాచారి, రవి, అమృతం, ప్రభాకర్‌రెడ్డి, నాగయ్య, నాగరాజు, కీర్తి ఎలమంచయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, సోమయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, సంతోష్, రామారావు, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, నగేష్, నాగలింగం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ అభివృద్ధికి కృషి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్

*సూర్యాపేట, జనవరి 31, ప్రభాతవార్త:*

గ్రంథాలయాల అభివృద్ధికి కృసి చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్త చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా సూర్యాపేట కార్యాలయంలో కమిటీ సభ్యులతో కలిసి బడ్జెట్ సమావేశం నిర్వహించారు. కార్యదర్శి కెవి సీతారామశాస్త్రీ 2023/ 24 సంవత్సరపు బడ్జెట్ వివరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పనిచేసి స్వీపర్లకు జీతాలు పెంచుతూ తీర్మానించినారు. హుజూర్‌నగర్ శాఖ గ్రంథాలయానికి సీఎం నిధుల నుండి 84 లక్షలు మంజూరు అయినందున గ్రంథాలయ భవనాన్ని పడగొట్టి కొత్త భవనాన్ని నిర్మించడానికి తీర్మానం చేసి ఆమోదించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదీనంలో గల గ్రంథాలయాలలో పనికిరాని పర్నిచర్ పాత పత్రికలు



వేలం వేయుటకు తీర్మాణించారు. అలాగే గ్రంథ పాలకులు పనిచేసిన సమయంలో పోయిన పుస్తకాలను రద్దు పరచుటకు సంచాలకుల వారికి ప్రతిపాదనలు పంపుటకు తీర్మానించినైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మెంబర్లు దుగ్యాల రవీంద్రరావు, రియాజుద్దీన్, డిపిఒ కార్యాలయం నుండి సీనియర్ అసిస్టెంట్ బాస్కర్, కార్యాలయ సిబ్బంది ఎంవీ రంగారావు, ఎంఎస్ శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

*హుజూర్‌నగర్ జనవరి 31 ప్రభాతవార్త*




ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగు కార్యక్రమ ం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మున్సిపాల్టీ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. మంగళవారం పట్టణంలోని 21వ వార్డులో రెండవ విడత కంటి వెలుగు కార య క్రమాన్ని వార్డు కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రి భాస్కర్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ అర్చన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ముందుచూపుతో పెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు. కంటి వెలుగు ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, మందులను, కళ్లజోళ్లను ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయిస్తామని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి సహాయ సహకారాలతో మున్సిపాలీ ట ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు ఎరగాని గురవయ్యగౌడ్, ఒరుగంటి నాగేశ్వరరావు, అమరబోయిన సతీష్, గంగ రాజు, రాంగోపి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగారెడ్డి

*మోతె, జనవరి 31, ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేవ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మామిళ్ల గూడెం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అరే లింగారెడ్డితో పాటు పలువురు నాయకులు పిబ్రవరి 2వ తారీఖున కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో పార్టీలో చేరుతారని తెలిపారు. మల్లన్న సమక్షంలో పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. మరోసారి కోదాడ ఎమ్మెల్యేగా మల్లన్నను గెలిపించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనంపాటి ప్రభాకర్‌రెడ్డి, మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి, మిక్కిలినేని సతీష్, మాజీ జెడ్పిటీసీ రామకోటయ్య, గుల్ల శ్రీను, యూత్ అద్యక్షులు షేక్ జానీ షాపా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అల్పాహారం వస్తువులు సమకూర్చిన హంస ఫౌండేషన్

*తిరుమలగిరి జనవరి 31 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలో తొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు హంస ఫౌండేషన్ అధ్యక్షురాలు చెరుకు లక్ష్మి సుధాకర్ మూడు నెలలకు సరిపడా అల్పాహార వస్తువులను సోమవారం అందజేశారు. 10వ తరగతి చదువుతున న్న విద్యార్థులు రోజు ఉదయం 8 గంటలకు పాఠశాలకు వెళ్లడంతో ఉదయంఅల్పాహారం కోసం ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తెలపగానే స్పందించి అల్పాహార వస్తువులను అంద జేశారు. ఈ కార య్రక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పత్తేపురం విజయ్, హంస ఫౌండేషన్ సభ్యులు పోరెళ్ల విప్లవకుమార్, మేడబోయిన వెంకన్న, గణేష్, సాగర్, చంద్ర,రాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# టివిఎస్ ఎక్స్‌ఎల్ వాహనంతో సాగర్ కాలువలో పడి వ్యక్తి మృతి

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 31 ప్రభాతవార్త*



మండలంలోని వేపలసింగారం గ్రామశివారులోగల సాగర్ కాలువలో టివిఎస్ ఎక్స్ ఎల్ వాహనంతో కాలువలో పడి బొల్లం అంజయ్య మృతి చెందాడు. గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బొల్లం అంజయ్య(43)మేకల కాపరి. మేకల మేత కోసం మేళ్లచెరువు శివారులో మేకలు కాస్తుంటాడు. సోమవారం సాయంత్రం తిరిగిఆయన ఇంటికి వెళుతుండగా ప్రమాదవశాత్తు కాలువలో పడిమృతి చెందాడు. ఇతనికి ఇద్దరు కుమారులు ఉనా న్నరు. విషయం తెలుసుకున్న గ్రామప్రజలకు విషాదఛాయలు అలుముకున్నాయి.

# మట్టపల్లి నృసింహునికి వెండి తీర్థపు బిందె బహుకరణ

*మఠంపల్లి జనవరి 31 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మంగళవారం మిర్యాలగూడకుచెందిన దంపతులు రూ.1 లక్ష 66వేలు విలువ చేసే 2 కేజీల 225 గ్రాముల వెండితో తయారు చేసిన తీర్థపు బిందెను ఆలయ అధికారులకు అందజేశారు. మిర్యాలగూడకు చెందిన దివాకరుని హనుమంతరావు ఉదయలక్ష్మి దంపతులు, దివాకరు ని ఫణీ ంద్ర శ్రావణి దంపతులు ఈ తీర్థపు బిందెను ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్,మట్ట పల్లిరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర ్చకులు దంపతులను ఆశీర్వచనాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార య్రక్రమంలో ఆలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణచార్యులు, పద ్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, ఫణిభూషణ మంగా చార్యులు, లక్ష్మినర్సింహమూర్తిసిబ ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాల్టీకి పరమపద వాహనం కొనుగోలు

*తిరుమలగిరి జనవరి 31 ప్రభాతవార్త*




తిరుమలగిరి మున్సిపాల్టీకి పరమపద వాహనం కొనుగోలు చేశామని కమీషనర్ దండు శ్రీను చెప్పారు. సోమవారంవిలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ శాఖ మం త్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో స్పెషల్ రిలీఫ్‌తో మంజూరైందని తెలిపారు. స్ధానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చొరవతో పరమపద వాహనంను కొనుగోలు చేశామన్నారు. అవసరం ఉన్నవారు సెల్:9963736687 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

# దళిత బంధు బస్సు ప్రారంభం

*తిరుమలగిరి జనవరి 31 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీ అంబేద్కర్‌నగర్‌కు చెందిన లబ్దిదారులకు దళిత బంధు స్కీం ద్వారా మంజూరైన మోనో ఫోర్స్ ట్రావెలర్స్ బస్సు, స్విఫ్ట్ డిజైన్ కారును బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార య్రక్రమంలో పాస్టర్ పురుషోత్తం, వార్డు కౌన్సిలర్ ఫత్తేపురం సరిత, నాగార్జున, రైతుసమన్వ య కోఆర్డినేటర్ సంకెపల్లి నరోత్తమరెడి డ్డ, పనికెర సోమయ్య, చిన్ని, గంగ యాకూబ్, చింతపల్లి విజయ్, సురేష్, ఎం.దిలీప్, రమేష్, గంట సామేల్, శ్రీనివాస్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన కార్మికులకు న్యాయం చేయాలి

మఠంపల్లి జనవరి 31 ప్రభాతవార్త




మండలకేంద్రంలోని స్థానిక సిమెంట్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కామళ్ల నవీన్ అన్నారు. మంగళవారం మండలంలోని పెదవీడు గ్రామంలో ఐఎఫ్‌టియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ మండలకేంద్రంలోని సిమెంట్ ఫ్యాక్టరీలో సోమవారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందగా, ఒక కార్మికుడు గాయపడ్డాడని వారి కుటుంబాలను పరిశ్రమ వారు ఆదుకోవాలని కుటుంబ సభ్యులకు పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని, వారికి న్యాయం జరిగే విధంగా ఐఎఫ్‌టియు వారి వెంట ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కామళ్ల శ్రీను, ఎస్‌కె.లాలు, వెంకటేశ్వర్లు, నెహ్రూ సైదులు, సాగర్, సుందరయ్య, నాగరాజు, గౌతమ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల కోర్టు పనులు ప్రారంభం

మేళ్ళచెరువు జనవరి 31 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మంగళవారం మహాశివరాత్రి తిరునాళ్ల జాతర కార్య క్రమాలలో భాగంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ఆటలను నిర్వ హించేందుకు నూతన కబడ్డీ కోర్టు పనులను సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇమ్రాన్, సాముల వెంకటరెడ్డి, బసవయ్య, బాలస్వామి,అశోక్‌తోపాటు కబడ్డీ పోటీల నిర్వాహక కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## రైతులను నష్టపరిచే లిఫ్ట్ పనులు నిలుపుదల చేయాలి

మేళ్ళచెరువు జనవరి 31 ప్రభాతవార్త



స్థానిక తహసిల్దార్ కార్యాలయమునకు మంగళవారం సుమారు 100 మంది రైతులు కలిసి మూకుమ్మడిగా వెళ్లి తహసిల్దార్‌ను కలిసి రైతులకు, భూములకు నష్టం జరిగే మెగా లిఫ్ట్ పనులను వెంటనే నిలుపుదల చేయా లని ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. లిఫ్ట్ వద్దు, లిఫ్ట్ నీరు వద్దు, నష్ట పరిహారం వద్దు అనే నినాదాలు చేస్తూ తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి జనవరి 31 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో మంగళ వారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మ నాభా చార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మి నర్సింహామూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం 44 వేలు

### గత ఏడాది కన్నా తగ్గిన ఆదాయం

నార్కట్‌పల్లి, నార్కట్‌పల్లి 31 ప్రభాతవార్త

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలలో భాగంగా అగ్నిగుండాలు సందర్భంగా వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల ఒక్క రోజు హుండీ ఆదాయం రూ.44,006 వేల రూపాయలు వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.గత ఏడాది ఇదే రోజు ఆదాయం 57 వేల రూపాయలు రాగా ఏడాది 44 వేల రూపాయలు వచ్చినట్లు సమాచారం.భక్తుల సంఖ్య పెరిగినా ఆదాయం పెరగలేదని అంచనా. కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ కె.మహేంద్రకుమార్, ఆలయ ప్రధానార్చకులు పి.రామలింగేశ్వర శర్మ ,ఆలయ సిబ్బంది ఇంద్రసేనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్,వంశీ తదితరులు, అధికారులు,ఆలయ సిబ్బంది, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## శివస్వాములుకు అన్నదానం

చౌటుప్పల్, జనవరి 31 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ ప్రాంగణంలోని శివదీక్షా సన్నిధానంలో శివ దీక్షా స్వాములకు మంగళవారం బచ్చనబోయిన జగదీష్-పవిత్ర దంపతులు శివదీక్షా పరులకు అన్నదానం చేశారు. శివ దీక్షా పరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన పోషకులను శివ స్వాములు ఆశీర్వదించారు. కార్యక్రమంలో గురుస్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నర్సింహా, బీమగోని శ్రీరాములు, దోటి రమేష్, కొయ్యడ కృష్ణ, వెంకటరమణ, వీరమల్ల దాసు, బూరుగు ప్రభాకర్, ముప్పిడి కృష్ణ, సదానంద, సింగనబోయిన రమేష్, శ్యామల సత్తిబాబు, సుర్వి నరసింహ, మధుసూదన్, వెన్నమల్ల రాజు, అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నార్కట్‌పల్లి, నార్కట్‌పల్లి 31 ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి కృషి చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.మంగళవారం మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో 50 లక్షలతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులకు జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి కింద పాఠశాలలు ప్రారంభం

నార్కట్‌పల్లి, నార్కట్‌పల్లి 31 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి అమలు చేస్తున్న మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నార్కట్పల్లి మండలంలో ఎంపిక చేయబడిన మోడల్ పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు నార్కట్‌పల్లి మరియు ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో పనులు పూర్తయిన వాటిని నేడి ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ్మా తెలిపారు.పాఠశాలలో అవసరమైన వసతుల కల్పనకు కేటాయించిన నిధులతో ప్రణాళిక ప్రకారం అన్ని పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, అడిషనల్ కలెక్టర్ కుష్బూ గుప్తా, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు హాజరవుతారని ఆయన విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## జియాపల్లిలో కంటి వెలుగు శిబిరం

బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ కోరారు. జియాపల్లిలో మంగళవారం ఆయన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు వరిగంటి కుమార్, ఉప సర్పంచు దుండిగళ్ల శ్రీరాములు, కొండమడుగు పిహెచ్‌సి వైద్యాధికారి డా॥ఇందిరా, మాజీ ఎంపిటిసి యర్కల బాలకృష్ణ, నాయకులు ఎండి. యూసుఫ్, నజీర్, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## ప్రతిష్ట కార్మికులకు మంత్రి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

చౌటుప్పల్, జనవరి 31 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటంలోని ప్రతిష్టా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మి కులకు కార్మికశాఖా మంత్రి మల్లారెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆఫీస్ బేరర్స్ సమావేశం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టా కార్మికుల వేతన ఒప్పందం కోసం సమ్మె చేస్తున్న తరుణంలో మంత్రి మల్లారెడ్డి కార్మికులకు వేతన ఒప్పందం చేస్తామని కార్మికుల దీక్షలను విరమింప జేశారని, కార్మికులకు ఇచ్చిన మాట నేటికి 43 రోజులకు చేరినా నెరవేరలేదన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలపై ఈ నెల 12 నుంచి 28వ తేదీ వరకు రాష్ట్రంలో సిఐటియు ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వ హించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో కార్మికులు మద్దతు తెల పాలన్నారు. ఈ సమావేశంలో కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, ఎండి.పాషా, కట్కూరి రామకుమారి, గోరిగె సోములు, బోడ భాగ్య, మాయ కృష్ణ, తుక్కాపల్లి సురేందర్, గడ్డం ఈశ్వర్ తదితరులున్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

డిండి, జనవరి 31 ప్రభాతవార్త

డిండి మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ అపూర్వరావ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈసందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చేవారిపట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. డిండి జాతీయ రహదారిపై ఉన్నందని ప్రమాదాలు జరుగకుండా నిత్యం హైవేపై గస్తీ నిర్వహించాలని, పట్టణంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్పీ సందర్శించిన సమయంలో డిఎస్‌పి నాగేశ్వర్, సిఐ పరశురామ్, ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్దుల నగేష్‌కు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన వినియోదారుల హక్కుల సంస్థ జిల్లా కమిటీ నియామకం కార్యక్రమంలో పాల్గొన్న రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్దుల నగేష్‌ను ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి కరుణాకర్ అధ్యక్షతన పూర్తిస్థాయిని కమిటీని నియమించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామగిరి హరిబాబు, వైస్ ప్రెసిడెంట్ శివకుమార్, స్టేట్ జనరల్ సెక్రటరీ బొద్దుల నగేష్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారి చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ బొద్దుల నగేష్‌కుమార్ మాట్లాడుతూ.. నూతన జిల్లా కమిటీకి స్వాగతం పలుకుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.



వినియోగదారుల హక్కుల సంస్థ గురించి తెలియజేస్తూ, వినియోగదారుడు అంటే ఎవరు వారు ఏ సందర్భాల్లో మోసపోతున్నారు. వారికి మనం ఏ విధంగా సహాయం చేయగలము వారు ఏ విధమైన న్యాయ పోరాటం చేయవచ్చు, వారు ఎక్కడ ఈ సమస్యలు పరిష్కరించుకోవలి అనే విషయాలపై వారు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. నూతనంగా నియమించిన కమిటీ పూర్తిస్థాయిలో వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని మీకు జరిగే సమస్యలు వారి దృష్టికి తీసుకొస్తే పరిష్కార మార్గాలు తెలియజేస్తారని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు. జిల్లా కమిటీ అధ్యక్షులుగా అక్కినపల్లి కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ దుమ్మ ఆనంద్, జనరల్ సెక్రెటరీ గుడిసె ప్రవీణ్‌తో పాటుగా 25 మందితో కూడిన సభ్యుల నియామకం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఆర్ఓ రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్ ప్రభాకర్‌రాజు యాదవ్, రాజేష్, ఇతర జిల్లాల అధ్యక్షుడు చిర్గుల్ల రాజు, కొండ శ్రీను, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వరిలో సస్యరక్షణ చర్యలు

కేతేపల్లి31,జనవరి,ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని గుడివాడ గ్రామంలో ప్రస్తుత యాసంగి లో సాగుచేస్తున్న వరి పొలాలను సందర్శించి తీసు కోవాల్సి న సస్యరక్షణ చర్యలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు మంగళవారం అవ గాహన కలిగించారు. ఈ సంద ర్భంగా వరి పొలాలు ఎం బారటం ,సూక్ష్మపోషకాల లోపా లను వ్యవసాయ శాఖ అధికారులు గమనించి రైతులకు తగు సూచనలు చేశారు. నత్రజని ఎరువులను సిఫారసుమేరకే వినియోగించాలని, మూడు సమభాగాలుగా చేసి పిలకదశలో, చిరుపొట్టుదశలో, ఆఖరి దఫా తప్పనిసరిగా పొటాషియంతో కలిపి వేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం వరిలో కాండం తొలుచుపురుగు, అక్కడక్కడ అగ్గితెగులు ఉందని, దాని నివారణకు వ్యవసాఖ అధికారుల సూచనలు పాటించి తగిన నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వీరేష్, ఎంఏవో పురుషోత్తం ,గ్రామరైతులు శ్రీను, సైదులు, సతీష్, కిరణ్, ఆసిఫ్, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

....... పిల్లిరామరాజు యాదవ్

నల్లగొండ కల్చరల్31,జనవరి,ప్రభాతవార్త:



అనునిత్యం పేద ప్రజలకోసం పరితపిస్తూ వారికి ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ ,ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ ,8వ వార్డు కౌన్సిలర్ పిల్లిరామరాజు యాదవ్. నల్లగొండ నియోజకవర్గంలో వివిధ కారణాలతో చనిపోయిన కుటుంబాలకు ఆయన ఆర్థిక భరోసా ఇస్తూ మంగళవారం పరామర్శించారు. కనగల్ మండలం యడవెల్లికి చెందిన చిన్నపాక మరియమ్మ కుటుంబానికి 10వేలు, నల్లగొండ మున్సిపాలిటీకి చెందిన ఎండి అక్బిల్ కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్లు మహేష్, బొమ్మకంటి నరేందర్, కొర్వి లింగస్వామి, బొమ్మకంటి లింగస్వామి, స్థానిక కౌన్సిలర్ గోగుల రాములమ్మ, గణేష్, పవన్ తదితరులు ఉన్నారు.

# బూరుగుపల్లిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో సోమవారం ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, సర్పంచ్ చింతల పరిమళ సంపత్‌తో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరం రెండు రోజులు కొనసాగుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జూకంటి వెంకటేష్, క్యాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్‌కుమార్, డాక్టర్ భరత్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, సులోచన, మాధవి ఆటోమెట్రిస్ట్ కవిత, డాటా ఎంట్రీ ఆపరేటర్ హరిత, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు యాదాద్రి నూతన బస్ స్టేషన్ ప్రారంభం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్టలో సుమారు రూ.6కోట్లతో ఆధునిక తరహాలో నిర్మించిన యాదాద్రి నూతన బస్‌స్టేషన్‌ను బుధవారం ప్రారంభించనున్నారు. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఉమ్మడి జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించగా ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఇతర ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొంటారని ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి తెలిపారు.

# స్వస్తివాచనంతో పాతగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి పాత గుట్టలో సోమవారం బ్రహ్మోత్సవాలు స్వస్తివాచనంతో ప్రారంభమయ్యాయి. శ్రీ విశ్వక్సేన ఆరాధన, స్వస్తివాచనం, రక్షాబంధన కార్యక్రమాలు పాంచరాత్ర ఆగమన సాంప్రదాయానుసారంగా యాజ్ఞచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చక బృందం, పారాయణీకులు ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో గీత, చైర్మన్ నరసింహమూర్తి ఇతర అధికారులు ఉద్యోగులు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం అంకురారోపణ:, మృత్సంగ్రహణ వేడుకలు జరిగాయి.

# శ్రీ స్వామివారి సేవల ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డీసీపీలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు డిసిపి రాజేష్ చంద్రలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం వారిని ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద ఆశీర్వచనం అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. డిఈఓ దోర్బల భాస్కర శర్మ, ఏసీపీ కోట్ల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపివో పదవి విరమణ

కేతేపల్లి31,జనవరి,ప్రభాతవార్త:

కేతేపల్లి ఎంపిడివో కార్యాలయంలో మండల పంచాయితీ అధికారి పుల్లాసి భాగ్యవతి పదవివిరమణ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

# వినూత్నమైన శైలిలో రైతులు నిరసన

గుండాల, ప్రభాతవార్త :



శిథిలావస్థకు చేరుకున్న గుండాల, నూనెగూడెం గ్రామాల మధ్య ప్రధాన రహదారిలోని బిక్కేరు వాగుపై బ్రిడ్జిని మంజూరు చేయాలని కోరుతూ రైతులు నిరసన తెలిపారు. నిత్యం ప్రయాణికులు రద్దీగా తిరిగే ఈ బిక్కెర వాగుపై బ్రిడ్జి నిర్మించాలని అనేక సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని, నూనెగూడెం, గుండాల గ్రామాల రైతులు ఎడ్లబండ్లతో, ట్రాక్టర్లతో నూనెగూడెం నుండి గుండాల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి తమ గోడను లిఖితపూర్వకంగా వినతిపత్రం రూపంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్‌కు అందజేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ .. ఏ కొద్ది పాటు వర్షాలు వచ్చిన గుండాల, నూనెగూడెం గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు పూర్తిగా నిలిచిపోతున్నాయని, ఫలితంగా సీతారాంపురం క్రాస్ రోడ్డు నుండి వయా గంగాపురం మీదుగా గుండాల మండల కేంద్రంలోకి వెళ్ళి ప్రభుత్వ కార్యాలయంలో పనులు చేసుకోవాల్సి న పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బ్రిడ్జి మీద నుండి నిత్యం నల్గొండ, మోత్కూరు పరిసర ప్రాంతాల నుండి పాలకుర్తి, కడవెండి, దేవరుప్పుల సీతారాంపురం గ్రామాలకు ప్రజలు రవాణా చేస్తున్నారు. ఈ బిక్కేరువాగుపై తక్షణమే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి తమను ఆదుకోవాలని ఎంపీపీకి ఇచ్చిన వినతిపత్రంలో రైతులు పేర్కొన్నారు. ఈ విషయంపై ఎంపీపీ సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులకు నివేదించి అతిత్వరలో సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కప్పర కనకారెడ్డి, మద్దెపురం రాజు, మద్దెపురం పరశురాములు, నర్సిరెడ్డి, ఎల్లయ్య, దివాకర్‌రెడ్డి, శ్రీను, బుషిగంపల పరశురాములు, మల్లయ్య, మహేష్, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయానికి మోదుగు రేకులు పుస్తకాల బహూకరణ

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు ప్రాంత విశిష్టత, సాంప్రదాయాలతో పాటు పాత రామన్నపేట నియోజకవర్గ తాలూకా స్థాయిలో పేరెన్నికగన్న వ్యక్తుల జీవిత చరిత్రలను తెలియజేస్తూ మోత్కూరు ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన మోదుగు రేకులు పుస్తకాలను మోత్కూరు శాఖ గ్రంధాలయానికి ప్రజాభారతి సంస్థ అధ్యక్షుడు తొర ఉప్పలయ్య బహూకరించారు. ఈ సందర్భంగా భావితరాల కోసం విలువైన పుస్తకాలు గ్రంధాలయానికి బహూకరించిన ప్రజాభారతికి శాఖా గ్రంథాలయం పక్షాన చైర్మన్ కోమటి మత్స్యగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాభారతి పూర్వ ప్రధాన కార్యదర్శి గుమిడెల్లి వెంకన్న, లైబ్రేరియన్ చిలకమర్రి బాబు చారి పాల్గొన్నారు.

# ఎస్ఈ కార్యాలయం ముందు మిషన్ భగీరథ కానర్మికుల జెఏసి ధర్నా




నల్లగొండ టౌన్, జనవరి 31 ప్రభాతవార్త

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మిషన్ భగీరథ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నల్లగొండ జెఏసి పిలుపు మేరకు మంగళవారం పానగల్ ప్లాంట్ ఎస్ఈ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధరా ్న నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్‌కెవి మిషన్ భగీరథ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆర్, ఆచారిలు మాట్లాడుతూ మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలకు నోచుకోక కాంట్రాక్టర్ల వేధింపులు భరించలేక కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎఐటియుసి, సిఐటియు, టిఆర్ఎస్‌కెవి, ఐఎఫ్‌టియు అన్ని కార్మిక సంఘాలు ఏకమై జెఏసిగా ఏర్పడి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20 వేల మంది కార్మికులు మిషన్ భగీరథలో పని చేస్తున్నారని, కార్మికులు చాలీచాలని వేతనాలతో సతమతమవుతున్నారని, మరోవైపు కనీస వేతనాలకు నోచుకోక శ్రమదోపిడికి గురవు తున్నారని ఆరోపించారు. ఫిబ్రవరి 6న నిర్వహిస్తున్న ఛలో హైద్రాబాద్ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జింజిరాల శ్రీను, తిరుగుడు కృష్ణ, కార్యదర్శి ఎండి జానీ, బత్తుల వెంకటేష్, నిమ్మనగోటి శ్రీను, లెనిన్, గట్టుపల్లి సంజీవరెడ్డి, ఆకుల వెంకటేష్, సైదులు, శంకర్, అశోక్, సైదులు, చుక్కా లింగస్వామి తదితరులు

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడు మృతి

నల్లగొండ టౌన్, జనవరి 31 ప్రభాతవార్త



పానగల్‌కు చెందిన మహ్మద్ అఖిల్(21) ఆర్థిక ఇబ్బందులతో తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంజయ్‌గాంధీ నగర్‌కు చెందిన అఖిల్ గత కొన్ని రోజులుగా హైద్రాబాద్‌లో ఒక ట్రాన్స్‌పోర్టు కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. గత కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో భాదపడుతూ తన తల్లిదండ్రులను రూ. 2 లక్షలు అడగగా వారు పేదరికంలో ఉన్నందున అట్టి డబ్బును సమకూర్చలేకపోయారు. ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుని త ండ్రి రబ్బాని ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సోములు మృతికి ప్రియదర్శిని నివాళి


చిట్యాల రూరల్, జనవరి 31 ప్రభాతవార్త



మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన జాల సోములు గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఆమె వెంట ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొవ్వూరి రంజిత్, నాయకులు గద్దపాటి రమేష్, మునుగోటి సత్తయ్య, మేడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షం వార్త జాతీయ దినపత్రిక

మాడ్గులపల్లి జనవరి 31 ప్రభాతవార్త:



సమాజరుగ్మతలను రూపుమాపుపై సమాజంలో జరుపుతున్న అవినీతి, బంధు ప్రీతి, అక్రమాలను వెలికితీసి నిజాలను నిర్భయంగా వెల్లడించే సామాన్యుడి గొంతుక వార్త తెలుగు జాతీయ దిన పత్రిక అని తోపుచర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదయ్య, ఎంపిటిసి కత్తి కనకారెడ్డి, రైతుబంధు సమితి గ్రామశాఖ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డిలు అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో మంగళవారం వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లపుదాసు యాకోబు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గున్‌రెడ్డి మణెమ్మశ్రీనివాస్‌రెడ్డి, షేక్ రహిమత్‌బీ, షేక్ ఖాసీం, బొప్పని లక్ష్మయ్య, మంగ శ్రీనివాస్, మంగ నాగరాజు, వివిధ పార్టీల నాయకులు ఎరెడ్ల అంజిరెడ్డి, చింతమల్ల ఆనంద్‌కుమార్, బొప్పని శ్రీనివాస్, వల్లెపు వీరన్న, బొప్పని జానయ్య, షేక్ రహీం, వల్లపుదాసు ప్రణవ్, బొల్లెంపల్లి శ్రీనివాస్, రాచూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చిర్ర సాంబామూర్తి కూతురు తాపస్యను పరామర్శించిన బిజెపి నేతలు

వేములపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీకే మండలాధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి కూతరు చిన్నారి తాపస్యను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజూర్‌నగర్ నియోజకవర్గ పాలక్ దాసరి మల్లేశం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆయన సోమవారం బిజెపి నాయకులతో కలిసి వచ్చి చిన్నారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని సాంబామూర్తిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనీయర్ నాయకులు వనం మదన్మోహన్, మాజీ మండలాధ్యక్షుడు కర్ర దామోదర్‌రెడ్డి, ఇండ్ల శ్రీనివాస్, హరి, అన్నం గోపాల్‌రెడ్డి, మాడ్గులపల్లి మండల ఉపాధ్యాక్షుడు ఏర్పుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన ముంబై యూనివర్సిటీ విద్యార్థులు

నాగార్జునసాగర్, జనవరి 31 ప్రభాతవార్త:



తెలంగాణ టూరిజం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనంను మంగళవారం ముంబై యూనివర్సిటీకి చెందిన పురావస్తు విభాగపు అధ్యయనకారులు యూనివర్సిటీ పురావస్తుశాఖ హెడ్ ఆఫ్‌ది డిపార్ట్మెంట్ డాక్టర్ యోజన భగత్ ఆధ్వర్యంలో 100మంది విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఈ బృందం బుద్ధచరిత వనం, జాతక వనం, జాతకవనం, స్తూపంవనం, ధ్యానవనం సందర్శించి అధ్యయనం చేశారు. అనంతరం వీరు మహాస్తూపవనం, ధ్యానవనం సందర్శించి అధ్యయనం చేశారు. అనంతరం వీరు మహాస్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యోజన భగత్ మాట్లాడుతూ దేశంలోని పురాతన బౌద్ధ చరిత్ర కలిగిన ప్రదేశాలను సందర్శించి అధ్యయనం చేస్తున్నామని దానిలో భాగంగానే ఆంధ్రా తెలంగాణ ప్రాంతంలోని బౌద్ధ క్షేత్రాలను సందర్శిస్తున్నామన్నారు. నాగారు ్జనసాగర్‌లో గౌతమ బుద్ధుని జీవిత చరిత్రను, బౌద్ధ విశేషాలను మహాస్తూపాన్ని అత్యుత్తమ ప్రమాణాలతో నిర్మించిన తెలంగాణ టూరిజానికి, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్యకు ధన్యవాదాలు తెలిపారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను వివరించారు.

# మృతి చెందిన బాలుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

..... దైద రవీందర్

కేతేపల్లి31,జనవరి,ప్రభాతవార్త:

కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన పట్టేటి శివకుమార్ (8)అనే బాలుడు ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతిచెందగా,ఈ సంఘటనకు చలించిన కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్ మంగళవారం బాలుడి తల్లిదండ్రులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్‌యాదవ్,ఎంపిపి పెరుమళ్ల శేఖర్, ఎంపిటిసి గాజుల ప్రభాకర్,మాజి సర్పంచ్ షేక్ లతీఫ్,గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ లింగయ్య, ఎన్ఎస్‌యుఐ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అల్లి అంజన్ కుమార్ యాదవ్, గోలి సీతయ్య, గాదరి రమేష్,నాగరాజు,గద్దపాటి నాగరాజు, టేకుల ప్రభాకర్, గాదరి కిరణ్, ఎండి.యూసుఫ్,చెనగోని రాజశేఖర్‌గౌడ్, సాయి, పందిరి సతీష్, తదితరులు ఉన్నారు.

# పాములపాడులో బిఎల్ఆర్ ఈశ్వర బంధం

మాడ్గులపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:



మండలం లోని పాముల పాడు గ్రామానికి చెందిన విద్యాకమిటీ మాజీ చైర్మన్ కుర్రి రాజు మృతి చెందడం జరిగింది. విషయం తెలుసు కున్న మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి రాజు మృతదేహానికి నివాళు లర్పించి మృతుని ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. అనంతరం బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే, ఈశ్వర బంధం కార ్యక్రమంలో భాగంగా రాజు అంత్యక్రియలకు హాజరైన బంధుమిత్రులకు, స్థానికులకు అవసరమైన భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ బ్రదర్స్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి సుజిత ఇండియన్ గ్యాస్ ఆధ్వర్యంలో అవగాహన

రాజాపేట ప్రభాతవార్త:



శ్రీ సాయి సుజిత ఇండియన్ గ్యాస్ రాజాపేట వారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సరస్వతీ కళాశాలలో గ్యాస్ ఉపయోగించ డంలో తీసుకో వాలసిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు మంగళ వారం అవగాహన కార్యక్రమంల నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, గ్యాస్ ప్రొప్రేటర్ సోమసాని హరిత అశోక్, మేనేజర్ భాస్కర్, అధ్యాపక బృందం, గుట్టిం పాండు, శ్రీను, కృష్ణ, రవి, రాజు, అనిల్, శ్రావణ్, లావణ్య, అశోక్, గ్యాస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జంతు హింసచట్టాన్ని తప్పకుండా పాటించాలి

## జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

జంతు సంక్షేమం కోసం ప్రభుత్వం జంతు హింస నివారణ చట్టం తీసుకొచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతి పౌరుడు తప్పక పాటించాలని, లేనిచో శిక్షార్హులని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో జంతు హింసా నివారణ సంఘం సమావేశం నిర్వహించి వివిధ అంశాలను సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవుల అవసరాల కనుగుణంగా అడవులు నరకడం, కొండలు, నదులు, సరస్సులు ఆక్రమించుకోవడం వల్ల కాలక్రమేణా జంతుజాలం అంతరించిపోవడానికి కారణభూతులవుతున్నారని, గుర్తించిన కేంద్ర ప్రభుత్వం వీటిరక్షణకు చట్టాలు చేస్తూ జంతు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందన్నారు. ఈచట్ట ప్రకారం జంతువులను, పక్షులను, నీటిలో జీవించే జలచరాలను హింసించిన హాని కలిగించిన చట్ట ప్రకారం జంతు సంక్షేమ బోర్డు శిక్షిస్తుందన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు జంతు సంరక్షణకు పాటుపడాలని, భూమ్మీద మానవులతోపాటు సహజీవనం చేస్తున్న వాటిపట్ల కరుణ చూపాలని, ఆహారం, త్రాగు నీరు



అందించాలని సూచించారు. నల్గొండ, మిర్యాల గూడ పట్టణంలలో స్లాటర్ హౌజ్ ల ఏర్పాటు కు స్థానిక సంస్థల అధికారుల సమన్వయం తో ప్రతిపాదనలు సమర్పించాలని పశు సంవర్థక శాఖ అధికారి ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా అకారణంగా వదలి వేసిన, జబ్బు పట్టిన జంతువుల సంక్షేమ కోసం పునరావాస కేంద్రం కు కూడా ప్రతి పాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పశువులనుపక్షులను, ఇతరజంతువు లను రవాణా చేయునప్పుడు తప్పని సరిగా జంతు రవాణా నిబంధనలు పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా రవాణా జరుగుట గమనించిన పౌరులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. పెంపుడు జంతువులను అమ్మడం, కొనడం, వాటి సంతాన అభివృద్ధి చేయడం ద్వారా వ్యాపారం చేయువారు తప్పని సరిగా రాష్ట్ర జంతు సంరక్షణ బోర్డ్ నుండి రిజిస్ట్రేషన్ పొంద వలెనని అన్నారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయించాలని, ఎట్టి పరిస్థితిలో వాటిని నిర్ధయ గా వదిలి వేయరాదన్నారు. జంతు వులను, పక్షులను బలి ఇవ్వడం నిషేధించినట్లు, జంతు బలులు ఇచ్చినచో చట్ట ప్రకారం శిక్షార్హులు అని తెలిపారు. ప్రతి పౌరుడు జంతు హింస చేయ రాధని, జంతువుల పట్ల కరుణ తో వుండి వాటిని సంరక్షించాలన్నారు. సమావేశంలో పశు సంవర్తక శాఖ జంతు సంక్షేమంపై ముద్రించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. తొలుత జంతు సంక్షేమ చట్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ యాదగిరి వివరించారు. ఈసమావేశంలో జడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్, రవాణా శాఖ అధికారి సురేష్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, డిపిఆర్ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్‌లు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

## - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్

దామరచర్ల జనవరి 31 ప్రభాతవార్త

త్వరలో జరగబోయే బడ్జెట్ కేటాయింపులో 30శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలంటూ ఎస్ఎఫ్ఐ రాష్ట్రకార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం దామరచర్ల మండలకేంద్రంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐరాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బకాయిలు ఉన్న రూ.3,300 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ రాక విద్యార్థుల సర్టిఫికెట్లను ఇచ్చేందుకు ఆయా కళాశాలలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తునాన్నయని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కాలేజీలలో కనీస వసతులు కరువయ్యాయని, బంగారు తెలంగాణ అంటూ సంక్షేమరంగంలో ముందున్నామంటూ గొప్పలు చెప్పుకొనే తెలంగాణప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వసతిగృహ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా కాస్మొటిక్ ఛార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేందుకు ఈనెల 30నుండి ఫిబ్రవరి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక, రాజకీయ అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు నాగమణి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వినోద్‌నాయక్, దీరావత్ శ్రీనునాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంబంపాటి శంకర్, కొర్ర సైదా, రమేష్, రేణుక, వీరన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు అలా వేస్తున్నారు...ఇలా పగుళ్ళు పడుతూనే ఉన్నాయి...

## నాసిరకం పనులతో ఇబ్బదులు పడుతున్న ప్రయాణికులు చేసిన చోటే మళ్ళీ మళ్ళీ మరమ్మత్తులు చేస్తున్న వైనం

రామన్నపేట, జనవరి31 ప్రభాతవార్త





"కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లైతుంది" ఇక్కడి రోడ్లకు చేస్తున్న ఓవర్ లే పనులు. గత ఎన్నో ఏళ్ళుగా చిట్యాల-భువనగిరి వైపుకు వెళ్ళే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి మరమ్మత్తులకు నోచుకోక ప్రయాణికుల పాలిట ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి వెంట ఎన్నో ప్రమాదాలు జరిగిన సంఘటనలో అనేక మంది ప్రాణాలు పోవడమే కాకుండా పలువురు గాయాలపాలై ఇప్పటికీ కోలుకోలేక పోవడం గమనార్హం. కాగా ఇటీవల చిట్యాల నుండి రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం వరకు ఓవర్ లే (రెన్యువల్) పనులకు 4కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. పది రోజుల క్రితం మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారిపై ఈ రెన్యువల్ పనులు చేపట్టగా పట్టణంలోని ప్రసన్నారత్నాకర ఫిల్లింగ్ స్టేషన్ ఎదురుగా వేసిన రోడ్డు మరుసటి రోజే పగుళ్ళు వచ్చి సుమారు 20 మీటర్ల వరకు బీటలువారింది. గుత్తేదారు మళ్ళీ వచ్చి అక్కడ తూ..తూ మంత్రంగా మరమ్మత్తులు చేపట్టి చేతులు దులుపుకున్నారు. అయినా తిరిగి అక్కడే పగుళ్ళు ఏర్పడి ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. అసలే ఏళ్ళ తరబడి మరమ్మత్తులకు నోచుకోని ఈ రహదారికి రెన్యువల్ పనుల ద్వారానైనా మోక్షం లభిస్తుందనుకున్న ప్రయాణికుల ఆశ అడియాసే అయ్యింది. అంతే కాకుండా చేసిన చోటే మళ్ళీ మళ్ళీ పనులు చేపట్టడం వారు చేపడ్తున్న నాసిరకం పనులకు నిదర్శనమని పలువురు ప్రయాణికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత శాఖ ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి నాణ్యతతో కూడిన పనులు జరిగేలా చూడాలని స్ధానికులు కోరుతున్నారు.

# పెన్‌పహాడ్ మండలం గూడెపుకుంట తండ వాసికి జాతీయ అవార్డు

పెన్‌పహాడ్, జనవరి 31, ప్రభాతవార్త:

కీర్తి ఆర్ట్స్ అకాడమీమ ప్రతిష్టాత్మకరంగా నిర్వహించిన స్వామి వివేకానంద 160వ జయంతి ఉత్సవాలు, శివరాత్రి ఉత్సవాలు కల్చరల్ ఈవెంట్ ఆర్గనైజేషన్ ద్వారా 2023 గాను విశిష్ట సేవలు అందించిన పలువురు కవులు కళాకారులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పెన్‌పహాడ్ మండలం గూడెపుకుంట తండకి చెందిన భూక్య వెంకటేశ్వర్లుకి రంగస్థలంలో టీవీలలో షార్ట్ పిలింలలో చేస్తున్న కళాసేవలకు గుర్తుగా స్వామి వివేకానంద అవార్డును విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న భూక్య వెంకటేశ్వర్లు సబ్ ఇంజనీర్‌కి కీర్తి అకాడమీ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు హోల్డర్ బిందులిమ్మ ఆధ్వర్యంలో బాస్కర ఆడిటోరియం హైదరాబాద్‌లో మాజీ కేంద్రమంత్రి తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్ వేణుగోపాల చారి దైవాజ్ఞ శర్మ సీని టివీ కళాకారుని రాగిణి మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సుస్మితారెడ్డి ప్రముఖ సీరియల్



నటీ యాంకర్ ప్రోడ్యూసర్ మహంతి చేతుల మీదుగా ప్రతిష్టాకరమైన స్వామి వివేకానంద అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు దైవాజ్ఞ శర్మ బిందులిమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు కళాకారులు ఆధ్యాత్మికవేత్తలు పలు స్వచ్ఛంద సేవా సంస్థల అద్యక్షులు పాల్గొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల గూడెపుకంట తండలో సంబరాలు జరుపుకుంటున్నారు. గూడెపుకుంట తండకి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టిన భూక్య వెంకటేశ్వర్లుకి పూల మాలలతో శాలువాలతో సన్మానించారు. అదే విధంగా పెన్‌పహాడ్ మండలానికి చెందిన పలువురు ప్రముఖులు మా మండలానికి పేరు ప్రతిష్ట పెరిగినాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గూడెకుంట తండ సర్పంచ్ బూక్య బద్రిక రవీందర్, ఎంపీటీసీ దరావత్ నాగునాయక్, ఉపసర్పంచ్ గుగులోతు లక్ష్మి, వార్డు మెంబర్లు బూక్య నరేష్ పద్మ, బూక్య గోపి, దరావత్ సుశీల, గుగులోతు మంగమ్మ, గుగులోతు లచ్చిరాం, మాలోత్ విజయ, భూక్య సైదా, కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
యాదగిరి గుట్ట, యాదాద్రి, భువనగిరి, భువనగిరి టౌన్, భువనగిరి రూరల్, భువనగిరి క్రైం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364